తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
3-2- ఫిబ్రవరి
2026
సంపుటి 103
సంచిక 3
వెల 5 రూ.

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



# 18 శాతానికి సుంకం

ప్రతీకార వస్తు సుంకాన్ని తగ్గించాం
భారత్ అమెరికా మధ్య
500 బిలియన్ డాలర్ల వాణిజ్యానికి అంగీకారం
రష్యా నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదు: ట్రంప్
భారతీయుల తరపున ట్రంప్‌కు కృతజ్ఞతలు: ప్రధాని మోదీ
రష్యా చమురు కొనుగోలు
అంశంపై స్పష్టత ఇవ్వని భారత ప్రభుత్వం




2 లో



మళ్లీ ఉద్యమ రోజులు
## గుర్తుకొచ్చాయి: కేటీఆర్

కేసీఆర్‌ను విచారించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు
ఢిల్లీ పర్యటనలతో రేవంత్‌రెడ్డి సాధించింది సున్నా
పెట్టుబడులు ప్రకటించారు.. పరిశ్రమలెక్కడ..?
మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

2 లో

## రాష్ట్రానికి రూ.10,134 కోట్లు

త్వరలోనే రైల్వే జోన్ భవనం పనులు ప్రారంభం
రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్



2 లో

# సర్వేలన్నీ మనవైపే!

## గెలిచే అభ్యర్థులకే బీఫామ్స్ ఇవ్వండి- పీసీసీ జూమ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రెబల్స్ లేకుండా చర్యలు తీసుకోండి
టికెట్లు రాని వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం
నేడు సాయంత్రం మంత్రులతో సీఎం భేటీ




హైదరాబాద్,ఫిబ్రవరి 2 తరంగాలు::
మున్సిపల్ ఎన్నికల్లో సర్వేలన్నీ మనవైపే ఉన్నాయని, మంచి మెజార్టీతో గెలుస్తామని చెబుతున్నా యని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గెలిచే అభ్యర్థులకే బీఫామ్స్ ఇవ్వాలన్నారు. సోమవారం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ ప్రదేశ్ ఎన్నికల కమిటీ జూమ్ మీటింగ్‌లో సీఎం, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తోపాటు ముఖ్యనేతలు పాల్గొన్నారుఇందు లో మున్సిపల్ అభ్యర్థుల జాబితాకు అధికారికంగా ఆమోదం తెలిపారు. అనంత రం సీఎం మాట్లాడుతూ రెబల్స్ లేకుండా చూసుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సీఎం సూచించారు. టికెట్లు రాని బలమైన నాయకులకు కార్పొరేషన్లలో నామి నేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. పార్టీ గుర్తులపై ఈ ఎన్నిలు జరుగుతున్నాయి. కాబట్టి అందరూ వీటిని ఛాలెంజ్‌గా తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారుటికెట్ కోరే నేతలు తమ అభ్యర్థుల గెలుపు బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రూ స్థానిక సమస్యలపై లోకల్ మేనిఫెస్టోనూ సిద్ధం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాల న్నారు. అభ్యర్థులకు బీఫామ్‌లను అందజేసే బాధ్యత డీసీసీలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నేతలు బీసీ రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావించారు. బీసీలకు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ ఇచ్చేలా కేంద్రం మీద ఒత్తిడి పెంచా లని కోరారు.నేడు మం త్రులతో సీఎం భేటీ.విదేశీ పర్యటన ముగిసి, నగరానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి అప్పుడే పార్టీ, పాలనా వ్యవహారాలపై ప్రధానంగా దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఆయన మంగళ వారం సాయం త్రం 6:30 గంటలకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పార్లమెంట్

వివరాలు 2లో..

# రాహుల్ X కేంద్రం

- ఆర్మీ మాజీ చీఫ్ నరవణే
- పుస్తకంలోని అంశాలు అక్షర సత్యాలు
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శనాస్త్రాలు
- అడ్డుకున్న కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్
- పబ్లిష్ కాని పుస్తకంలోని అంశాలను ఎలా ప్రశ్నిస్తారని నిలదీత



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 తరంగాలు:
లద్దాఖ్, డోక్లాంలోకి 2020లో కొన్ని చైనా యుద్ధ ట్యాంకర్లు ప్రవేశించాయని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెట్టాలని చూసిందని, ఇప్పటికైనా ఆ వాస్తవాన్ని వెల్లడించాలని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే తీర్మా నం అంశంపై సోమవారం రాహుల్ గాంధీ అనేక అంశాలను ప్రస్తావించారు. దీనిలో భాగంగానే మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నర వణే స్వయంగా రాసిన ప్రచురితం కాని పుస్తకం 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'లోని కొన్ని అంశాలను సభలో ప్రస్తావించారు.ఈ ప్రశ్నలతో ఒక్కసారిగా సభలో గందరగోళం నెలకొంది. చైనా సైన్యం మెల్లమెల్లగా భారత సరిహద్దుల్లోకి చొరబడుతున్నదని నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఓ మ్యాగజైన్ ప్రచురించింది. వాటిని రాహుల్‌గాంధీ సభలో ఉటంకించారు. నరవణే పుస్తకంలోని అంశాలు నూటికి నూరు శాతం వాస్తవాలని వాదించారు. కేంద్రప్రభుత్వం అసలు వాస్తవాలను చూసి భయపడుతోందని, అందుకే తనను ఆ అంశంపై మాట్లాడనీయడం లేదని ఆరోపించారుతన ప్రశ్నలకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సమాధానం ఇవ్వలేక బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలను కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. రాహుల్‌గాంధీ పేర్కొంటున్న పుస్తకం

వివరాలు 2లో..



## హైకోర్టు తీర్పును అభినందిస్తున్నాం

మార్గదర్శకాలు ఇవ్వడంలో తప్పేమిలేదు: సుప్రీంకోర్టు
సోషల్ మీడియాలో పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ తిరస్కరణ

2 లో

## కాసుల కక్కుర్తితోనే తిరుమలలో అపచారం

నువ్వుల నూనె కంటే చౌకగా నెయ్యి సరఫరా..
ప్రతి చుక్కా కల్తీయే..
వైకాపా నేతల రూ.235 కోట్ల దోపిడీని
ప్రజలకు తెలియజేయాలి
జనసేన సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు



2 లో

జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
మంగళవారం 3 ఫిబ్రవరి 2026

# సర్వేలన్నీ మనవైపే!

మొదటి పేజి తరువాయి

ఇన్‌చార్జ్ మంత్రులతో భేటీ కాను న్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొంటారు. ఈ సమావేశలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు, పార్టీ బలోపేతం, తాజా రాజకీయాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లే అంశా లు, ఎన్నికల వ్యూహాలపై చర్చించే అవకాశముంది. ఈ సమావేశానికి హాజరయ్యే ఇన్ చార్జ్ మంత్రులకు తమ పరిధిలోని మున్సిపాలిటీల్లోని సమగ్ర సమాచారంతో హాజరు కావాలని పార్టీ సూచించింది.

# రాష్ట్రానికి రూ.10,134 కోట్లు

న్యూఢిల్లీ : రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.10,134 కోట్లు రైల్వే కేటాయింపులు చేసినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు సంబంధించిన భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. రైల్వేజోన్ ఆపరేషన్ ప్రక్రియ చాలా జఠిలమైనదని, సిబ్బంది మొత్తం మార్చాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కంట్రోల్స్, కమాండ్, టైం టేబుల్ కూడా మార్పు చేయాల్సి ఉంటుందని, ఇదంతా చాలా జఠిలమైన ప్రక్రియ అని అన్నారు. వాస్తవానికి కొత్త రైల్వే జోన్ ఏర్పాటుకు గతంలో మూడు, నాలుగేళ్లు పట్టేదని, కానీ తాము చాలా వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. మార్పిడి ప్రక్రియ సజావుగా జరిగేందుకు పనిచేస్తున్నామని, సౌత్ కోస్ట్ జోన్ రైల్వే కార్యాలయం నిర్మాణ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ ప్రక్రియ చాలా వేగంగా కొనసాగుతోందని, ఈ విషయంలో సహచర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించి రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అలాగే మరో రూ.92,649 కోట్లతో కూడిన ప్రాజెక్టులు ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలిపారు. 100 శాతం రైల్వే ట్రాక్ విద్యుద్దీకరణ పూర్తయిందన్నారు. రూ.3,418 కోట్లతో 73 రైల్వే స్టేషన్లను పునర్నిర్మాణం చేశామన్నారు. సూళ్లూరుపేట, రాయనపాడు, కాకినాడ, మంగళగిరి, తుని రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పూర్తయిందన్నారు. ఎనిమిది వందే భారత్, ఎనిమిది అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లతో ఇతర ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్ నుంచి కనెక్టివిటీని మెరుగుపరిచినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో 1,949 కిలోమీటర్ల రైల్వే లైన్ 100 శాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తియినట్లు చెప్పారు. 805 అండర్ పాస్, ఫ్లై ఓవర్లు నిర్మించినట్లు తెలిపారు. మరోవైపు కోల్‌కతా-చెన్నై కారిడార్‌ను నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయబోతున్నట్లు వివరించారు. ఈ లైన్‌తో ఆంధ్రప్రదేశ్‌కు పెద్దయెత్తున మేలు జరగనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు.

# రాహుల్ X కేంద్రం



మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు ప్రచురితం కాలేదని, అసలు ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి సభలో ఎలా మాట్లాడతారని నిలదీశారుదీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కేంద్ర మంతి అమిత్ షా మాట్లాడుతూ.. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశ భద్రత వంటి సున్నితమైన అంశాలపై బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. జాతీయ భద్రత అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవద్దని రాహుల్‌కు హితవు పలికారుఈ అంశంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. వార్తా పత్రికల క్లిప్పింగులు, ప్రచురణ కాని పుస్తకాల్లోని అంశాలను సభలో ప్రస్తావించకూడదని హితవు పలికారు. అనంతరం ఆయన రూల్ బుక్ నియమాలను చదివి మరీ వినిపించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌ను 'దిద్దుబాటును నిరాకరించే బడ్జెట్' అని అభివర్ణించారు దేశప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం అలసత్వం వల్ల దేశంలో తయారీ రంగం కుంటుపడిందని మండిపడ్డారు. రైతుల కష్టాలకు పరిష్కారం, నిత్యావసరాల తగ్గుదలపై బడ్జెట్‌లో ఎలాంటి ఊరట లేదని ధ్వజమెత్తారు. తర్వాత స్పీకర్ సభను మంగళవారానికి వాయిదా వేశారుదేశాభివృద్ధికి దిక్సూచి కేంద్ర పద్దు: ప్రధానిమోప్రధాని నరేంద్ర మోదీ బడ్జెట్‌ను దేశ అభివృద్ధికి కొత్త దిశను చూపే దిక్సూచి అని అభివర్ణించారు. ఆత్మనిర్భర్ భారత్, మేక్140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు ప్రతిబింబమని పేర్కొన్నారు.బయో-ఫార్మా శక్తి, సెమీకండక్టర్ మిషన్ 2.0 వంటి కొత్త పథకాల ద్వారా దేశీయ ఉత్పాదకత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 18 శాతానికి సుంకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: 'రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుంది. అమెరికా, వెనిజులా నుంచి చమురు కొంటామని భారత ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మోదీ నా ప్రియమైన స్నేహితుడు. నేను ఆయనతో ఫోన్‌లో సంభాషించాను. మోదీ హామీ ఇవ్వడంతో మేం భారత్‌పై విధిస్తున్న ప్రతీకార వస్తు సుంకాన్ని25% నుంచి 18%కి తగ్గిస్తున్నాం.రెండు దేశాల మధ్య దాదాపు 500 బిలియన్ డాలర్ల విలువైన వాణిజ్యా నికి అంగీకారం జరిగింది' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తన సొంత సోషల్‌మీడియా 'ట్రూత్' ద్వారా ప్రకటించారు. 'భారత్ ప్రధాని మోదీతో మాట్లాడటం సంతోషాన్నిచ్చింది. నా గొప్ప స్నేహితుల్లో మోదీ ఒకరుమేమిద్దరం రష్యా- యుద్ధం ముగింపు గురించి సంభాషించాం. రష్యా నుంచి చమురు కొనుగోలును ఆపివేసి, అమెరికా, వెనిజులా నుంచి కొంటామని హామీ ఇచాచరు. ఈ నిర్ణయం రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి సహాయపడుతుంది. భారత్‌తో మా అనుబంధం భవిష్యత్‌లో మరింత బలోపేతం అవుతుంది' అని పేర్కొన్నారుఇదే అంశంపై అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పష్టతనిచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో సంభాషించారని ధ్రువీకరించారు. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ సమయంలోనే ట్రంప్ శుభవార్త చెప్పడం శుభపరిణామమని, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో జైశంకర్ భేటీ కానుండటం శుభసూచకమని భారత ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే.. రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో ఇప్పటివరకు భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదుట్రంప్‌తో సంభాషణ అద్భుతం: ప్రధాని మోదీఈ రోజు నేను నా ప్రియమిత్రుడు, అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్‌తో సంభాషించాను. ఆ సంభాషణ అద్భుతంగా సాగింది. భారత ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న ప్రతీకార ఎగుమతి సుంకాలను ఆయన 25శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఆనందాన్నిచ్చింది.అంత గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు 140 కోట్ల మంది భారతీయుల తరఫున ట్రంప్‌కు నా కృతజ్ఞతలు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు తీసుకునే నిర్ణయాలు రెండు వైపులా మేలు చేస్తాయి. ట్రంప్‌తో కలిసి సన్నిహితంగా పనిచేయడానికి నేనెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

# మళ్లీ ఉద్యమ రోజులు గుర్తుకొచ్చాయి: కేటీఆర్

హైదరాబాద్, : రాష్ట్రంలో నడుస్తున్నది వేధింపు ల ప్రభుత్వమని, ఫోన్ ట్యాపింగ్ ఒక అబద్ధాల పుట్ట అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌ను గంటల తరబడి విచారించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో ఉన్న తమ నివాసంలో మీడియా తో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.కేసీఆర్ సిట్ విచారణ సందర్భంగా బీఆర్‌ఎస్ శ్రేణులు నిర్వహించిన బైక్ ర్యాలీలు, ఆందోళనలు చూస్తే తెలంగాణ ఉద్యమ రోజులు గుర్తొచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అబద్ధపు ప్రచారాలు, అక్రమ విచారణలతో 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తోందని నిప్పులు చెరి గారు. కేసీఆర్‌ను విచారణ పేరిట గంటల తరబడి కూర్చోబెట్టడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అన్నారుచట్టప్రకారం ఆయన నివాసానికే వచ్చి విచారణ చేయాల్సి ఉన్నా, హుందాగా కేసీఆరే వెళ్లారని గుర్తు చేశారు. 900 మంది పోలీసుల మోహరింపు కేవలం మీడియా అటెన్షన్ కోసమేనని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ 'సిట్'ల పేరిట ఎంక్వైరీలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కేవలం ఒక 'డైవర్షన్' సబ్జెక్టు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఏ బిజినెస్ మ్యాన్ గానీ, ఏ నటి గానీ ఫిర్యాదు ఇవ్వలేదని, ఇదంతా ఒక కల్పిత కథ అని కొట్టిపారేశారురాజ్యాంగం ప్రకారమే ఇంటెలిజెన్స్ వ్యవస్థ నడుస్తుందని, రేవంత్‌రెడ్డికి కూడా సమాచారం వస్తోందని, అందులో అక్రమమేమీ లేదని వివరించారు. ప్రతి ప్రభుత్వంలో పోలీసులు సమాచారం ఇవ్వడం సహజమని, కేసీఆర్ హయాంలో కూడా అదే జరిగిందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేస్తు న్న అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మరని అన్నారుమీడియా కూడా ప్రభుత్వ అబద్ధాలను యథాతథంగా ప్రచురించడం మానుకోవాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ వాట్సాప్ గ్రూపుల ద్వారా బీఆర్‌ఎస్ పై విషప్రచారం చేస్తున్నారని సీఎంవో నుంచే దుష్ప్రచారాలు సాగడం బాధాకరమన్నారు. ఏదైనా ఇల్లీగల్ అని చెప్పడానికి ఆధారాలు ఉంటే వాటిని కోర్టులో సమర్పించాలి తప్ప, ట్వీట్లు లేదా ప్రెస్ మీట్లలో తీర్పులు ఇవ్వకూడదని అన్నారు.సజ్జనార్ ఏమైనా జడ్జి అయ్యాడా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒక విషయం చట్టవిరుద్ధమా కాదా అని తేల్చాల్సింది కోర్టులు మాత్రమేన ని, పోలీసులు కేవలం అభియోగాలు మోపి ఆధారాలు చూపాలని హితవు పలికారు. కాం గ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం పరిపాలనా, శాంతి భద్రత, వనరుల దోపిడీ వంటి ప్రధాన వైఫల్యాలతో కొట్టుమిట్టాడుతోందని విమర్శించా రుమేడారం జాతరను కూడా సక్రమంగా నిర్వహించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదన్నారు. కోఠిలో పట్టపగలు బ్యాంకులో కాల్పు లు జరిపి దోపిడీ చేయడం, చందానగర్‌లో గోల్డ్ షాపు లూటీ వంటి ఘటనలు శాంతిభద్రతల దుస్థితికి అద్దం పడుతున్నాయని అన్నా రు. 'డే లైట్ మర్డర్లు, డే లైట్ బ్యాంక్ రాబరీలు' సాధారణమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.కేంద్ర బడ్జెట్ విషయంలోనూ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. దేశానికే లైఫ్ సైన్సెస్ క్యాపిటల్ అయిన హైదరాబాద్‌కు బయో ఫార్మా రంగంలో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం బీజేపీ ద్వంద్వ నీతికి నిదర్శనమ న్నారు. కేంద్ర ప్రభుత్వం నెలకు లక్ష కోట్ల వడ్డీ కట్టేలా దేశాన్ని అప్పుల ఊబిలోకి నెడుతోందని ధ్వజమెత్తారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కోత విధించడం, ఎరువుల సబ్సిడీ, ఆహార సబ్సిడీని తగ్గించడం వంటి నిర్ణయాలు సామాన్యులపై భారాన్ని పెంచుతాయని విశ్లేషించారు.కేంద్ర ప్రభుత్వం సుమారు 208 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, కేవలం వడ్డీల రూపంలోనే నెలకు లక్ష కోట్ల రూపాయలు చెల్లిస్తోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 60 సార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి సాధించింది ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం తన వ్యక్తిగత కేసులు మాఫీ చేసుకోవడానికే రేవంత్ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారుగత మూడు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి మూడు సార్లు దావోస్‌కు వెళ్లారని, కానీ ఒక్క పెట్టుబడైనా వాస్తవంగా నేలమీదకి వచ్చిందా అని ప్రశ్నించారు. దావోస్‌లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చామని గొప్పగా ప్రకటనలు చేస్తున్నారని, కానీ ఆ పరిశ్రమలు ఎక్కడ స్థాపించారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024లో మాత్రమే లక్షల కోట్ల పెట్టుబడుల ప్రకటనలు చేశారని, వాటిలో ఎంత శాతం అమలయ్యాయో తెలపాలని కోరారు.మున్సిపోల్స్‌లో విజయం సాధిస్తాం.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘనవిజయం సాధించబోతోందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గతంలో 143 మున్సిపాలిటీల్లో 135 గెలిచామని, ఈసారి అనేక స్థానాలను కైవసం చేసుకుంటామని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీని బ్లాక్ మెయిల్ పార్టీ అన్న వారి వ్యాఖ్యలను తిప్పికొడుతూ, అసలైన బ్లాక్ మెయిల్ బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అని ఘాటుగా విమర్శించారు. బీఆర్‌ఎస్‌ను 'బ్లాక్‌మైల్ పార్టీ'గా చిత్రీకరించేందుకు ప్రయత్నిం చడం హాస్యాస్పదమని వ్యాఖ్యానిస్తూ, నిజంగా ఎవరి మీద బ్లాక్‌మైల్ చేశామో పేర్లు చెప్పాలని సవాల్ విసిరారు. ఆర్టీఐ దుకాణాలు పెట్టి కోట్లు సంపాదించిన చరిత్ర రేవంత్‌ది అని మండిపడ్డారుతెలంగాణకు బీజేపీ ఏమి చేసిందో చెప్పాలి..'మేము ప్రెస్ కాన్ఫరెన్స్‌లకు భయపడే వాళ్లం కాదు. పదేళ్లుగా మీడియాను ఎదుర్కొని వాళ్లు మాకు నీతులు చెప్పడం హాస్యాస్పదం' అని కిషన్‌రెడ్డి ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి ముందు తన పార్టీ పరిస్థితి గురించి మాట్లాడాలని, కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం సాధించిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మెగా పవర్‌లూమ్ క్లస్టర్ వంటి దీర్ఘకాలిక డిమాండ్లపై ఇప్పటికీ నిధులు రాకపోవడాన్ని గుర్తుచేస్తూ, కేవలం మాటలతో సరిపెట్టడం కాకుండా ఫలితాలు చూపాలని సూచించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేస్తుంటే దాన్ని ప్రశ్నించకుండా రాష్ట్రంలో రాజకీయ విమర్శలకే పరిమితం కావడం సరికాదని అన్నారు.సీఎం బావమ్మర్ది సింగరేణి స్కాం.సింగరేణి బొగ్గు గనుల టెండర్లలో సీఎం బావమ్మర్ది సృజన్‌రెడ్డి భారీ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 'సైట్ విజిటేషన్ సర్టిఫికేట్' నిబంధనను కంపల్సరీ చేసిన తర్వాత, అసలు ఎంతమంది సైట్ విజిట్ చేశారనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సృజన్ రెడ్డి కాల్ డేటా తీస్తే ఎవరెవరికి ఫోన్లు వెళ్లాయో, కుంభకోణం ఎలా జరిగిందో అడ్డంగా దొరికిపోతారని సవాల్ విసిరారు.ఈ వ్యవహారంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేసినా, ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారుకేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి విషయంలో కుమ్మక్కయ్యాయని, అందుకే వాస్తవాలు బయటికి రావడం లేదని విమర్శించారు. ఒక సీఎండీ స్థాయి అధికారిని విచారించడానికి నాలుగైదు ర్యాంకులు తక్కువ ఉన్న వ్యక్తితో కమిటీ వేయడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు బౌన్సర్లతో వెళ్లి భూములను ఆక్రమిస్తుంటేచట్టప్రకారం కేసు పెట్టిన సీఐ హబీబుల్లా ఖాన్‌ను వెంటనే బదిలీ చేయడం ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. కృష్ణా నది ప్రాజెక్టుల విషయంలో రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పక్కన పెట్టి తన పాత బాస్ చంద్రబాబుకు, కేంద్రానికి దాసోహం అవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# హైకోర్టు తీర్పును అభినందిస్తున్నాం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: సోషల్ మీడియాలో పోస్టులపై కేసులు నమోదు చేసే విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి సోమవారం సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు సబబేనని అభినందించింది. రాజకీయ విమర్శలపై క్రిమినల్ కేసులు పెట్టొద్దని ఇటీవల తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. అయితే అప్పీల్‌ను సుప్రీం కోర్టు సోమవారం తిరస్కరించింది. వివరాల్లోకి వెళితే.. బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కార్యకర్త శశిధర్‌గౌడ్(నల్ల బాలు) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే ఆరోపణలతో పోలీసులు ఆయనపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.దీనిపై శశధర్‌గౌడ్ గతంలో హైకోర్టును ఆశ్రయించగా విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. త

కసు విచారణ సందర్భంగా హైకోర్టు పోలీసు యంత్రాంగానికి పలు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. కేవలం రాజకీయ విమర్శలకే కేసులు పెట్టడం సరికాదని, పరువు నష్టం ఫిర్యాదులపై నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయరాదని ఇటీవల తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన తెలంగాణ సర్కార్‌కు తాజాగా చుక్కెదురైంది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ కేసును విచారించిన సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పును అభినందిస్తున్నామని స్పష్టం చేసింది.

# కాసుల కక్కుర్తితోనే తిరుమలలో అపచారం

అమరావతి: జంతుకొవ్వు నుంచి వచ్చిన రసాయనాలతో తయారు చేసిన నెయ్యినే వైకాపా హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీ కోసం సరఫరా చేశారని జనసేన సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఈ సింథటిక్ నెయ్యి సరఫరా చేసిన డెయిరీలకు అసలు ఆవులే లేవని, పాలు, వెన్న సేకరించిన దాఖలాలు లేవని పేర్కొంది. అయినా వైకాపా పాలనలో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేశారని ధ్వజమెత్తింది. ఈ నెయ్యిలో జంతుకొవ్వులు లేవని సీబీఐ నేతృత్వంలోని సిట్ నివేదికలో ఎక్కడా లేదని వివరించింది. ఆ నెయ్యి తయారీలో వాడిన రసాయనాలు జంతుకొవ్వు నుంచి వచ్చినవేనంటూ శాస్త్రవేత్తలు చెబుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని చెప్పింది. ఇన్ని వాస్తవాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నా, ఘోర అపచారం చేసి కూడా క్లీన్‌చిట్ లభించిందంటూ వైకాపా నాయకులు ప్రచారం చేసుకోవటం దౌర్భాగ్యమని తెలిపింది. కల్తీ నెయ్యి కొనుగోలు, సరఫరాకు ద్వారాలు తెరిచి రూ.233 కోట్ల శ్రీవారి నిధులు దోచుకున్నది వైకాపా వారేనని, స్వామి వారి ఆలయానికి ధర్మకర్తలుగా ఉండాల్సిన వారే నీతి బాహ్యమైన చర్యలకు ఒడిగట్టటం అత్యంత హేయమని అభిప్రాయపడింది. మంగళగిరిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సోమవారం సాయంత్రం జనసేన పార్టీ సర్వసభ్య సమావేశం ఈ మేరకు తీర్మానించింది. 'వైకాపా హయాంలో నువ్వుల నూనె కంటే చౌక ధరకే నెయ్యి సరఫరా చేశారు. అందులోని ప్రతి చుక్కా కల్తీయే. ఆవు, పాలు, వెన్న లేకుండా నెయ్యి సృష్టించటం శాస్త్రవేత్తల వల్ల కూడా సాధ్యం కాదు. కేవలం వైకాపా వారికే సాధ్యం. తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారి ప్రసాదం తయారీలో కల్తీ జరిగిందనేది నూటికి నూరు శాతం వాస్తవం. రసాయనాలతో సృష్టించిన ద్రవ్యాన్నే నెయ్యిగా చూపించి.. దాంతోనే 20 కోట్ల లడ్డూలు చేసి ప్రసాదంగా విక్రయించారు. ఈ కఠోర వాస్తవాలను సీబీఐ నివేదిక స్పష్టంగా చెబుతోంది. ఎన్‌డీడీబీ



ఇచ్చిన నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారనే విషయాన్ని వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టి భక్త కోటిని కదిలించారు. వెంకటేశ్వర స్వామి కొండపై అపచారం జరిగితే మాట్లాడకుండా ఎలా ఉంటాం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటుపై చర్చించే సమయం ఆసన్నమైంది. తిరుమల లడ్డూ తయారీకి అవసరమైన ఆవు నెయ్యిలో ప్రమాదకర రసాయనాలు కలిపి అపచారానికి పాల్పడ్డ వైకాపా నీచత్వాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేసేలా శాసనసభలో చర్చించాలి. ప్రజలకు తెలియజేసేందుకు జనసేన సన్నద్ధం కావాలి' అని తీర్మానంలో పేర్కొన్నారు భారత భవిష్యత్తు శక్తిని ఆవిష్కరించే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ప్రధాని నరేంద్ర మోదీకి జనసేన పార్టీ కార్యవర్గ సమావేశం అభినందనలు తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించింది. 'వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ 2026-27 బడ్జెట్ రూపుదిద్దుకుంది. మన దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమయ్యే విధంగా ఈ బడ్జెట్ చేస్తుంది' అని పేర్కొంది.

జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...



## 16 వార్డులో కాంగ్రెస్ పార్టీకి

# బ్రహ్మారథం పడుతున్న వార్డు ప్రజలు

కల్వకుర్తి.ఫిబ్రవరి 2 తరంగాలు ప్రతినిధి

16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడికల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి కేరాఫ్ రమాకాంత్ రెడ్డి ప్రచార జోరు పెంచారు. గెలిచిన నాయకుడి వెంటసంబరాలు చేసుకోవడానికి ఏ విధంగా ప్రజలు ఉంటారో ఆ విధంగా వార్డులోని పలు కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గా పసుల లలిత వెంకట్ రెడ్డి ఇంటింటిప్రచారం లో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ చేతి గుర్తుకే మన ఓటు అంటూ ప్రజలు అభ్యర్థి వెంట కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా యువ నాయకుడు రమాకాంత్ రెడ్డి ఓటర్లనునేరుగాకలుసుకొనిహస్తంగుర్తుకుఓటువేసిగెలిపించాలని అభ్యర్థించారు.16వ వార్డు కాలనీవాసులు మాట్లాడుతూగతప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ కాలనీలలో సి.సి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు





వచ్చాయని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అధికార పార్టీకే ఓటు వేసి గెలిపిస్తామని తెలియజేశారు. కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన చేస్తున్న సీ.ఎం.రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే ప్రజా పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలవిశ్వాసం గెలుచుకుందని గుర్తుచేశారు. కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి,మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 16వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, 16వ వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంపన్నులకు స్వర్గం,పేదలకు

# శాపం,ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్

### సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు : ఎస్.కె. ఖాసిం

ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 02 తరంగాలు : ప్రజల దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సంపన్న వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చే విధంగా ఉంది. పేదల మౌలిక అవసరాలను, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా కాకుండా, కనీస అవసరాలను కూడా తీర్చలేని ఈ కేంద్ర బడ్జెట్‌ను ప్రజలంతా నిరసించాలి.సామాన్య ప్రజలకు అందుబాటులో లేని ఈ కేంద్ర బడ్జెట్ పూర్తిగా సంపన్న వర్గాల కోసమే ఉపయోగపడుతోంది. వంటగ్యాస్, ఎరువులు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) వంటి ప్రజలకు అత్యవసరమైన అంశాలను ఈ బడ్జెట్ పూర్తిగా పట్టించుకోలేదు. మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ తీవ్ర నిరాశను మిగిల్చింది. ప్రజల ఆర్థిక సంక్షోభాలకు నివారణ చూపే సంక్షేమ పథకాలు ఇందులో కనిపించడం లేదు. తెలంగాణ ప్రజల చిరకాల డిమాండ్ అయిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించలేదు.సామాన్య ప్రజలను పూర్తిగా విస్మరించి, సంపన్న వర్గాలకు, పెద్ద పెద్ద కార్పొరేట్లకు ఊతమిచ్చే విధంగా కేటాయింపులు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంపన్న వర్గాలకు పూర్తిగా అనుకూలమని ఈ బడ్జెట్ మరోసారి తేటతెల్లం చేసింది.భారతదేశంలో నిరుద్యోగం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. రైతుల దివాలా సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధరలు, ఉపాధి కూలీల వేతనాలు వంటి కీలక అంశాలకు తగిన బడ్జెట్ కేటాయింపులు లేవు. ధనిక వర్గాల ప్రయోజనాల కోసం మేడిపండు, తేనెపూతలతో ఈ బడ్జెట్ రూపొందించబడింది. లక్షలాది చిన్న పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఈ బడ్జెట్ వల్ల ఏర్పడుతోంది.వ్యవసాయ రంగం, విద్య, వైద్యం వంటి ముఖ్యమైన రంగాలకు అదనంగా నిధులు కేటాయించలేదు. మౌలిక వసతులు, సంక్షేమ రంగాలకు కోతలు మొదలయ్యాయి. ఉద్యోగాలు కల్పించేందుకు కొత్త అవకాశాలు ఈ బడ్జెట్‌లో కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా బీజేపీ పాలిత కేంద్రం, ప్రతిపక్ష రాష్ట్రాలపై వివక్ష చూపే విధంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రాల నుంచి పన్నులు వసూలు చేసుకుంటూ, నిధుల కేటాయింపుల్లో అన్యాయం చేస్తోంది.పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల ఆయిల్ కంపెనీల దోపిడీ మరింత పెరుగుతోంది. దీని భారం పూర్తిగా సామాన్య ప్రజలపై పడుతోంది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే చర్యలు ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదు. కనీసం పంటలకు గిట్టుబాటు ధరల విషయంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకోలేదు.బయ్యారం స్టీల్ ప్లాంట్ సాధ్యతపై అధ్యయనం చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ఈ బడ్జెట్‌లో దాని గురించిన ప్రస్తావన లేదు. వ్యవసాయ రంగానికి రూ.1.27 లక్షల కోట్ల కేటాయింపులు చేశామని ప్రభుత్వం చెబుతున్నా, గత బడ్జెట్‌తో పోలిస్తే కేవలం 7 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది అంకెల్లో తప్ప, ఆచరణలో రైతులకు ఉపయోగపడేలా లేదు.ఎరువుల సబ్సిడీగా రూ.1.71 లక్షల కోట్లు ప్రకటించినప్పటికీ, యూరియా కొరతను అధిగమించేందుకు తీసుకునే చర్యలపై



స్పష్టత లేదు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ప్రణాళిక ఈ బడ్జెట్‌లో లేదుదేశంలో మహిళలపై రోజురోజుకు హత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నప్పటికీ, మహిళా రక్షణ కోసం ప్రత్యేక నిధుల కేటాయింపులు లేవు. దేశంలో కోట్లాది మంది కౌలు రైతులు ఉన్నారు, కానీ వారికి ఎలాంటి రక్షణ లేదు. భూమిలేని పేదలు కోట్లాదిమంది ఉన్నప్పటికీ, వారి కోసం భూమి కేటాయింపులు గానీ, ప్రత్యేక పథకాలు గానీ లేవుఈ కొత్త బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి సరిపడ నిధులు కేటాయించలేదు. 125 రోజులు పని దినాలు పెంచామని గొప్పలు చెప్పిన మోడీ ప్రభుత్వం, దానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయలేదు. ఈ బడ్జెట్‌లో ఉన్న ఉపాధి పనులే ఊడబీకేటట్టు ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 125 రోజులు పని దినాలు కల్పించాలంటే సుమారు రూ.3 లక్షల కోట్ల అవసరం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కానీ ఈ బడ్జెట్‌లో ఉపాధికి కేవలం రూ.95 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది పాత ఉపాధి కూలీల బకాయిలకే సరిపోని పరిస్థితి ఉంది.ఉపాధి కూలీలు దేశంలో కోట్లాదిమంది ఉన్నారు. 2008 కరువు కాలంలో, కరోనా సమయంలో ఉపాధి హామీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడింది. అలాంటి పథకాన్ని అనేక ఆంక్షలతో కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. ఉపాధి పనుల ద్వారా దేశంలో 18.63 శాతం దళితులు, 17.32 శాతం ఇతర అణగారిన వర్గాలు ఉపాధి పొందుతున్నారు. గత ఏడాది 12.5 కోట్ల పని దినాలు కల్పించగా, ఈ ఏడాది కేవలం 7.5 కోట్ల పని దినాలకే పరిమితం చేశారు. రాష్ట్రంలో 57.46 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 1.21 కోట్ల మంది ఉపాధికి ఉపాధి దొరుకుతుంది. 100 నుంచి 125 దినాలను పెంచి అర్హులైన వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది ప్రభుత్వాలపై ఉంది. కొత్తగా జాబ్ కార్డులు లేని లక్షలాది మందికి వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలి.ఉపాధి ఖర్చులో రాష్ట్రాలు 40 శాతం భరించాలనే కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. ఇప్పటికే రాష్ట్రాలు 10 శాతం ఖర్చు కూడా భరించలేని పరిస్థితిలో ఉన్నాయి. ఇది ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా సమాధి చేయాలనే ప్రయత్నంగా కనిపిస్తోంది గ్రామీణ ప్రజలకు ఆరోగ్యం దెబ్బతింది, విద్య అందుబాటులో లేదు. ఆకలి చావులు, కరువు కాటకాలు, పనుల లేమితో వలసలు పెరుగుతున్నాయి. మైక్రో ఫైనాన్స్ అప్పుల భారంతో గ్రామీణ మహిళలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుటుంబాల్లో ఆర్థిక ఒత్తిళ్ల వల్ల గొడవలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి.ఈ పరిస్థితుల్లో గ్రామీణ ప్రజలకు 125 ంజులు పని కల్పించి,ఈ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకం, రైతు వ్యతిరేకం, మహిళా వ్యతిరేకం, సామాన్యుల వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాల్లోకి రావాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తోంది

# కేసముద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ లో కి చేరికలు

### మున్సిపల్ పరిధి 15వ వార్డు,గిర్ని తండా కు చెందిన గిరిజన నాయకులు బదావత్ శీను ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ చేరికలు




కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి ఫిబ్రవరి. 02, తరంగాలు: సోమవారం కేసముద్రం స్టేషన్ మున్సిపల్ పరిధి 15వ వార్డు,గిర్ని తండా కు చెందిన గిరిజన నాయకులు బదావత్ శీను ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ బానోత్ శంకర్ నాయక్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు ప్రజలు యువకులు ఉద్యోగస్తులు ప్రతి ఒక్క సామాజిక వర్గానికి చెందిన ప్రతి వ్యక్తి కూడా ఈ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేర్చలేదని, ప్రభుత్వ మోసం చేసిందని ప్రభుత్వంతో విసుకు చెంది తమ వ్యతిరేకతను తెలియపరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ హామీలు అమలు చేసేవరకు మా పోరాటాలు ఆగవు గాని అన్నారు. ఈ మున్సిపల్ లో ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలోని కేసముద్రం మున్సిపాలిటీల్లో గులాబీ జెండాను ప్రజల అండ దండలతో ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసినారు. ప్రతి కార్యకర్తకు వెన్నంటే ఉండి ఎలాంటి



ఆపతి వచ్చిన నేనున్నానని మీకు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని చేరిన కార్యకర్తలందరికీ హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో కేసముద్రంమున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్ సతీష్ రెడ్డి ,రావుల రవిచంద్ర రెడ్డి, మరి రంగారావు, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్, గుంజపడుగు కొమ్ములు,మోడం రవీందర్ గౌడ్,ఆగే వెంకన్న,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచులు ఏర్పుల సునీత కుమారస్వామి, వాంకుడోత్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.


## మృతుడు కొర్ర గుండియా కుటుంబానికి

# రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కల్వకుర్తి. ఫిబ్రవరి 2. తరంగాలు ప్రతినిధి

కడ్తాల్ మండల కేంద్రంలోని హనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జంబల్ల బావి తండా కు చెందిన కొర్రగుండియా రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం హనుమాన్ పల్లి సర్పంచ్ శీను నాయక్ ద్వారా తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కొర్ర గుండియా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అండగా నిలిచి అధైర్య పడవద్దని ధైర్యం చెప్పి ఏలాంటి అవసరం ఉన్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తన ట్రస్ట్ ద్వారా తక్షణసాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అలాగే హనుమాన్ పల్లి సర్పంచ్ శీను నాయక్ తమ వంతు సహాయంగా 2000 రూపాయలు మృతుని కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అండగా



ఉండి ఆర్థిక సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు మృతుని కుటుంబ సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్ ప్రియా రమేష్ ఉప సర్పంచ్ మహేష్ యాదవ్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ వార్డ్ సభ్యులు దేవుల నాయక్ ప్రశాంత్ జగన్ గౌడ్ రేణుక శివ శాంతి కృష్ణ మల్లేష్ నాయకులు కుమార్ గౌడ్ పాండు రమేష్ ప్రేమ్ రామకృష్ణ సక్రు శివ శీను జగన్ చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా 13 వార్డ్ బిఆర్ఎస్ కౌన్సిలర్

# అభ్యర్థి జావాజీ రామస్వామి యాదవ్ ఇంటింటి ప్రచారం.

కల్వకుర్తి ఫిబ్రవరి 02 తరంగాలు ప్రతినిధికల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి జావాజీ రామస్వామి యాదవ్ గెలిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ చేసిన అభివృద్ధి.కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ హెడ్మాసత్యం చేసిన అభివృద్ధికార్యక్ర మాలనుతెలియజేస్తూప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న అవస్థలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి13వ వార్డు అభివృద్ధికి పాటుపడాలని బిఆర్ఎస్ పార్టీని గెలిపించి కల్వకుర్తి మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగిరేయాలని ఈరోజు 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారంనిర్వహించారు.ఈ ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు 13వ వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌వి బూటకపు హామీలు మోసపూరిత వాగ్దానాలు

### ఈ ప్రభుత్వమూ ఫోన్ ట్యాపింగ్ చేస్తుందనే అనుమానం-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు-కాంగ్రెస్ పార్టీపై చార్జ్‌షీట్ విడుదల

హైదరాబాద్, : కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లు, 420కి పైగా హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక ప్రజలు, ఉద్యో గులు, యువతను ఘోరంగా మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో పాలన నడుస్తోందని, మున్సిపాలిటీల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పేర్కొ న్నారు.తెలంగాణ సమాజంలోని అన్నివర్గాలు అసంతృప్తితో ఉన్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్‌కు అవకాశ మిస్తే అందరి ఫోన్లు ట్యాప్ చేశారని, కాంగ్రె స్ కూడా ట్యాపింగ్ చేస్తున్నదనే అనుమానాలున్నాయని వెల్లడిం చారు. సోమవారం హైదరాబాద్‌లో ని హరిత ప్లాజాలో 'కాంగ్రెస్‌వి బూటకపు హామీలు వాగ్దా నాలు, అరాచక, అవినీతి పాలన' అం టూ ఆ పార్టీపై చార్జ్‌షీట్‌ను రాంచందర్‌రావు, ఎంపీ ఈటల రాజేందర్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆశిష్ శెలా ర్, కో ఇంచార్జి అశోక్ పర్మాని విడుదల చేశారుఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ పేరిట చార్జి షీట్‌ను రిలీజ్ చేశామని తెలిపారు. కామారెడ్డి, వరంగల్, చేవెళ్ల గ్యారెం టీలు ఇచ్చారు.. కానీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, రాష్ట్ర ప్రభుత్వం వద్ద జీతాలు ఇవ్వడా నికి కూడా నిధులు లేవని విమర్శించారు. అందుకే కేంద్రం నుంచి వచ్చే నిధుల కోస మే ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం రిటైర్డ్ ఉద్యో గుల బెనిఫిట్స్ కూడా ఇవ్వని దుస్థితిలో ఉందని పేర్కొన్నారు. దాదాపు 40 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారు. అయినా సర్కార్‌కు పట్టింపు లేదని ధ్వజమెత్తారు. ఒక్క ఉస్మానియా యూనివర్సిటీకే రూ. 1000 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి, కనీసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ కింద వేల కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందని, పేదలను ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిషన్ కూడా ఇవ్వని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుద్యోగులకు 4 వేల భృతి ఇస్తామని చెప్పి విస్మరించిందని దుయ్యబట్టారు.ఆ రూ.2,500 కోట్లు ఎటుపోయాయి..కంద్ర పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఇందిరమ్మ ఇండ్లు ఎవరికి ఇచ్చారు అని రాంచందర్‌రావు ప్రశ్నించారు. మున్సిపాలిటీలకు కాంగ్రెస్ చేసింది ఏంటని? బీజేపీతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్నో పథకాలకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. కానీ రాష్ట్రంలో ఎన్నో కుంభకోణాలు జరుగుతున్నాయని ఆరోపించారుట్యాక్స్ నిధులు దుర్వినియోగం అవు తున్నాయని, 7 మున్సిపాలిటీల్లో ట్యాక్స్‌కు సంబంధించిన దాదాపు రూ.2,500 కోట్లు ఎటు పోయాయో ఎవరికీ తెలియదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా డ్రగ్స్ చేరిందని, రాష్ట్రంలో హత్యలు, లైంగికదాడులు జరుగుతున్నాయని, శాంతి భద్రత లకు విఘాతం కలుగుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారుహిందూ ఆలయాలపై దాడు లు జరుగుతున్నాయని, పోలీసులు మాత్రం కూల్చిన వాళ్లను మెంటల్ అని అంటున్నారని, మరి వాళ్లు మెంటలా.. వీళ్లు మెంటలా అర్థం కావడం లేదన్నారు. హోం, లా, మున్సిపల్ శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయని.. అన్ని విభాగాల్లో సీఎం ఫెయిల్ అయ్యారని



విమర్శించారుమంత్రులకు ఒకరికొకరికి పడదు..రాష్ట్రంలో మంత్రుల్లో ఒకరికొకరికి పడటంలేదని రాంచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో గన్స్ పెట్టి బెదిరించే స్థాయికి పరిస్థితి దిగజారిందని, కాంగ్రెస్‌ది 40 శాతం కమీషన్ల పార్టీ అని, పన్నులు వసూలు చేసి వారి జేబుల్లో దాచు కుంటున్నారని, కానీ ప్ర జలకు మాత్రం ఏమీ చేయడంలేదన్నారు. ఉందని, ఎందుకంటే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాణేనికి బొమ్మ, బొరుసు లాంటివని ది అభివృద్ధి ఎజెండా: ఆశిష్ శెలార్‌బీజేపీది ఒకటే ఎజెండా.. అది అభివృద్ధి ఎజెండా అని ఆ విషయం బడ్జెట్ చూస్తేనే అర్థమవుతుంది ఆ పార్టీ ము న్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆశిష్ శెలార్ తెలిపారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ చేసిన మోసాలు అన్నీ ఇన్ని కావని, తెలంగాణను చూస్తే ఆవేదనగా ఉందని, ప్రశాం తంగా ఉన్న తెలంగాణను నాశనం చేశారని పేర్కొన్నారుకాంగ్రెస్, బీఆర్‌ఎస్ మోసాలపై చార్జి షీట్ రిలీజ్ చేయడం దురదృష్టకరమని, వాళ్లు మంచి చేస్తే తమకు ఈ అవసరం వచ్చేది కాదని, అవినీతి, మోసాల నుంచి తెలంగాణకు విముక్తి కావాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరా రు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ గౌతంరావు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, సీనియర్ నాయకులు జీ వెంకట్‌రెడ్డి, సునీత, విఠల్, కప్పర ప్రసాద్ పాల్గొన్నారు.

# 'మున్సిపల్' సమరం..




మొయినాబాద్, : మొయినాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. 26 వార్డుల్లో ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోరు కనిపిస్తోంది. ముఖ్యంగా ఈసారి చైర్మన్ స్థానం ఎస్సీ (జనరల్) కు రిజర్వు కావడంతో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి. నామినేషన్ల పర్వం ముగిసి, ప్రచారం పతాక స్థాయికి చేరడంతో అభ్యర్థులు ఓటర్ల మనసు గెలుచుకునేందుకు శ్రమిస్తున్నారురిజర్వేషన్ల దెబ్బ.. 'రిమోట్' పాలిటిక్స్‌చైర్మన్ పీఠం ఎస్సీ (జనరల్)కు కేటాయించడంతో, గతంలో ఆశలు పెట్టుకున్న పలువురు అగ్రనేతలు షాక్కు గురయ్యారు. దీంతో వారు ప్రత్యక్షంగా కాకుండా, తమ నమ్మకస్థులను లేదా అనుచరులను బరిలోకి దింపి 'రిమోట్ కంట్రోల్' పాలిటిక్స్కు తెరలేపారు. పార్టీల కండువాలు మార్చే 'జంపింగ్' రాజకీయాలు కూడా క్యాడర్లో అయోమయం సృష్టిస్తున్నాయిఎన్నికల్లో ప్రధానంగా 111 జీవో ఉ ఎల్ఆర్‌ఎస్ (గా-గా) చిక్కులు అభ్యర్థులను ఇరు క్కున పెట్టనున్నాయి. గత కొంతకాలంగా ఎన్నికల హామీల నీటి మూటలు గాని మిగిలిపోయాయి. మొయినాబాద్ ప్రాంతంలో అతిపెద్ద సమస్య 111 జీవో. దీనివల్ల భూముల క్రయవిక్రయాలు, నిర్మాణాలపై ఆంక్షలు ఉండటం సామాన్య ఓటర్లలో అసంతృప్తిని కలిగిస్తోంది. ఎల్ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణలో జరుగుతున్న ఆలస్యం మధ్యతరగతి వర్గాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేసే అవకాశం ఉంది.ప్రభుత్వం ఇంటింటికీ నీరు ఇస్తామని చెప్తున్నా, పట్టణంలోని పలు వార్డులకు నీరు అందడం లేదు. ముఖ్యంగా మహిళా ఓటర్లు ట్యాంకర్ల కోసం పడుతున్న ఇబ్బందులు ఎన్నికల్లో కీలకం కానున్నాయి.డ్రైనేజీ ఉ పారిశుధ్యం కుడా అస్తవ్యస్తంగా మారాయి.వర్షాకాలం వస్తే వీధులు చెరువులుగా మారడం, మురుగు కాల్వల నిర్వహణ అధ్వానంగా ఉండటంతో స్థానికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. 'వార్డులను పట్టించుకునేవారికే ఓటు' అనే నినాదం వినిపిస్తోంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్నా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఎలాంటి చర్యలు లేకపోవడం ప్రధాన లోటుగా కనిపిస్తోంది.త్రిముఖ పోరు.. ఎవరి ఎత్తుగడ వారిదే!పార్టీల వారిగా ప్రధాన ఎత్తుగడలు, నినాదాలను పరిశీలించగా అధికార పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు (ఆరు గ్యారంటీలు) తమను గెలిపిస్తాయని ధీమా గా ఉండగా, బీఆర్‌ఎస్ గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల కల్పనను గుర్తు చేస్తూ ఓట్లు అడుగుతోంది.బీజేపీ అధికార పక్షాల వైఫల్యాలను ఎండగడుతూ, 'మార్పు' నినాదంతో పట్టణ సమస్యలపై ఫోకస్ పెట్టింది. మొయినాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 26 వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు (32,821) అందులో పురుషులు (16,419), మహిళలు (16,402) మహిళా ఓటర్ల సంఖ్య పురుషులతో సమానంగా ఉండటంతో, అభ్యర్థులు మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మహిళా సంఘాలతో భేటీ అవుతున్నారు. ఓటరు నాడి ఎటువైపు ఉందో తెలియక అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతోంది. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్లో మొయినాబాద్ ప్రజలు ఎవరికి పట్టం కడతారో, అభివృద్ధిని చూసి ఓటేస్తారా లేక సమస్యల వేదికగా తీర్పునిస్తారా అన్నది వేచి చూడాలి!

### వృద్ధురాలిని నమ్మించి

## మోసం.. నిందితుడి అరెస్ట్



కామారెడ్డి, :సహాయం చేస్తానని నమ్మించి, ఓ వృద్ధురాలిని మత్తులోకి దించి ఆమె మెడలోని బంగారు ఆభరణాన్ని అపహరించిన కేసులో నిందితుడిని కామారెడ్డి పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నిందితుడి వద్ద నుండి చోరీకి గురైన రూ. 25,000 విలువైన ఒక తులం బంగారు గుండ్లను (మంగళసూత్ర పూసలు) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కామారెడ్డి పట్టణంలోని భరత్ రోడ్కు చెందిన బట్టు నర్సవ్వ (60) అనే వృద్ధురాలు కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తోంది. గత నెల 30వ తేదీన మధ్యాహ్నం సమయంలో ఆమె భూపుత్రమ్మ కళ్యాణ మండపం సమీపంలోని కల్లు దుకాణం వద్ద ఉండగా, నిందితుడు రత్లా రవి (35) ఆమెతో మాటలు కలిపాడు. ఆమె సరిగా నడవలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన నిందితుడు, తానే స్వయంగా ఇంటి వద్ద దింపుతానని తన మోటారు సైక్పి నమ్మించి తీసుకెళ్లాడు. ఇంటికి వెళ్ళిన తర్వాత ఆమెకు మళ్ళీ కల్లు తాగించి, ఆమె మత్తులోకి వెళ్ళగానే మెడలోని ఒక తులం బంగారు గుండ్లను బలవంతంగా లాక్కొని, ఆమెను కిందకు తోసివేసి పరారయ్యాడు. మరుసటి రోజు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామారెడ్డి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడు రవి గా గుర్తించి అతడు తాను లాక్కెళ్లిన బంగారం సొత్తును అమ్మడానికి తీసుక వెళ్ళుతుండగా సుబాష్ రోడ్డులో పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింద న్నారు.కామారెడ్డి జిల్లా గాంధారి మండలం జెమినీ తండా చెందిన రత్లా రవి గా గుర్తించినట్లు తెలిపారు. ఎవరైనా అపరిచితులు మాట కలిపి సహాయం చేస్తామంటే నమ్మి వారి వాహనాలపై వెళ్ల వద్దన్నారు. మద్యం లేదా ఇతర మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, ఒంటరి మహిళలు బయటకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఏదైనా అనుమానాస్పద వ్యక్తి లేదా సంఘటన కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలన్నారు. కేసును అతి తక్కువ సమయంలో ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో చురుకైన పాత్ర పోషించిన ఏఎస్ఐ రంగారావు, పిసిలు కమలాకర్, రాజు, సంపత్లను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్పి చైతన్య రెడ్డి, పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి, సిసిఎస్ సీఐ శ్రీనివాస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

జిన్నారం/ అమీన్ పూర్, ఫిబ్రవరి 2: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో జిన్నారం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్ తెలిపారు. ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలికింది కాంగ్రెస్ పార్టీయేనని, కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని వెల్లడించారువంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.

# అలంకారప్రాయంగా సెగ్రిగేషన్ షెడు

### నూతన సర్పంచులు వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

కోదాడ, ఫిబ్రవరి 2 : గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తడి, పొడి చెత్త వేరు చేసేందుకు గాను సెగ్రిగేషన్ షెడ్లను మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం కూడా గ్రామాలలో ఈ విధానాన్ని అనుసరిస్తుంది..గ్రామాల్లో ఎక్కడా చెత్త కనిపించకుండా ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు చేర్చి సెగ్రిగేషన్ షెడ్లలో తడి, పొడి చెత్తలను వేరు చేసి కంపోస్టు ఎరువులను తయారు చేసి గ్రామపంచాయితీలకు ఆర్థిక వనరులు సమకూర్చేలా చర్యలు చేపట్టిందిజిల్లా వ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో మాత్రమే సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారు. ఎక్కువ గ్రామాల్లో నిరుపయోగంగా ఉంటున్నాయి. సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణ ఉద్దేశ్యం మంచిదైనప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడంతో లక్ష్యం దెబ్బతింటుంది. గ్రామాలు, పట్టణాల్లో సైతం వీటిని నిర్మించారు. తడి, పొడి చెత్త వేరు చేసేందుకు ఇంటింటికి బుట్టలు, చెత్త సేకరించే విషయమై ప్రజలకు అవగాహన కూడా కల్పించారు.ట్రాక్టర్‌లు ఉన్న పలితం శూన్యంపకడ్బందీగా చెత్తను డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్లకు చేర్చేందుకు ప్రతి గ్రామపంచాయితీకి ఒక ట్రాక్టర్ను కూడా మంజూరు చేశారు. సదరు ట్రాక్టర్ ద్వారా గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుల వద్ద కుప్పగా పోసి ఆ తరువాత తడి, పొడి చెత్తలను వేరు చేసి సేంద్రీయ ఎరువును తయారు చేసే లక్ష్యంగా గ్రామాలకు ఆదాయ వనరులను సమకూర్చుకునే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు.జనావాసాలకు దూరంగా షెడ్లు ఏర్పాటజనావాసాలకు దూరంగా గ్రామ శివారులో వీటిని ఏర్పాటు చేశారు. తడి, పొడి చెత్తను అరబెట్టేందుకు డ్రైయింగ్ ప్లాంట్స్, స్టోర్ రూమ్లను ఏర్పాటు చేశారు. పాచిపోయిన ఆహారం, కుళ్లిన కూరగాయలు, ఆకుకూరలు తడి చెత్త డబ్బాలో వేయాలి. చిత్తు కాగితాలు, తుప్పు పట్టిన వస్తువులు, కలప, ప్లాస్టిక్ తదితర వాటిని పొడి చెత్త డబ్బాలో వేయాలి. గ్రామాల్లో అవగాహన కల్పించి చెత్త డబ్బాలను కూడా పంపిణీ చేశారు. ప్రతి వార్డులో సేకరించిన తడి, పొడి చెత్తను సేంద్రీయ ఎరువుకు వినియోగించనున్నారు. పొడి చెత్తను రీసైక్లింగ్ ' ప్లాంట్కు తరలిస్తారు. తడి చెత్తను వర్మీకంపోస్టు ఎరువుగా తయారు చేసి కొద్ది రోజులు నిల్వ ఉంచి ఎరువుగా మార్చి రైతులకు విక్రయిస్తారు. అధిక గ్రామాల్లో సేంద్రీయ ఎరువులను తయారు చేయకపోవడంతో గ్రామపంచాయితీలకు ఆదాయ వనరులు తగ్గుతున్నాయి. సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి.నెరవేరని లక్ష్యంఒక్కొక్క షెడ్ను రూ.12 లక్షలు వెచ్చించి నిర్మించారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయితీలు ఉన్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు గ్రామపంచాయితీ సర్పంచ్లను కంపోస్టు ఎరువు తయారు చేయాలని ఆదేశిస్తున్నారు.



గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులు లేరు. ఏ గ్రామంలో చూసినా జనాభాకు అనుగుణంగా నలుగురు, ఐదుగురు గ్రామపంచాయితీ కార్మికులు పనిచే స్తున్నారు. ఎక్కువ శాతం మంది మల్టీపర్పస్ కార్మికులుగా పనిచేస్తూ తక్కువ వేతనాన్ని పొందుతున్నారు. నెలకు రూ.9500 మాత్రమే చెల్లిస్తుండడంతో మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదునెలవారీగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఉన్న వారు కూడా వెళ్లిపోతు న్నారు. దీంతో కంపోస్టు ఎరువును తయా రు చేయడం సర్పంచ్లకు ఇబ్బందిగా మా రింది. నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు వృథాగా ఉంటున్నాయి. గ్రామపంచాయితీలకు ఆదాయ వనరులు తగ్గుతున్నాయి. . కొన్ని గ్రామాల్లో స్థలాలు లేక ఇరుకు స్థలాల్లో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. సదరు ప్రాంతాల్లో కంపోస్టు ఎరువు తయారు చేయడం ఇబ్బందిగానే ఉంది. దీనితో ప్రభుత్వ లక్ష్యం నెరవేరనట్లు అయింది. ప్రస్తుతం నూతనంగా సర్పంచులు పదవి బాధ్యతలు చేపట్టడంతో సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి ఆదాయ వనరులుగా మార్చాలని పలువురు కోరుతున్నారు.


## క్లినికల్ పాథాలజీ సర్టిఫికెట్
# కోర్స్ కార్యక్రమంలో పాల్గొన్న డా.భరత్

వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 2,తరంగాలు :వర్ధన్నపేట కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్లినికల్ పాథాలజీ సర్టిఫికెట్ కోర్స్ ను జంతు శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కె సంధ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోషయ్య అధ్యక్షతన సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం. భరత్ ఎం.బీ.బీ.ఎస్, వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పటల్ ఆర్.ఎం.ఓ పాల్గొని కోర్సు ను ప్రారంభించి,ఈ కోర్సు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాథాలజీ కోర్స్ నేర్చుకునే విద్యార్థులకు మా యొక్క పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి విష్ణుకుమార్, డాక్టర్ జీ. రజిత, డాక్టర్. ఎం రెడ్డప్ప, డాక్టర్ మధుసూదన్ రెడ్డి,



డాక్టర్ వి సంపత్ రెడ్డి, డాక్టర్ స్నేహలతారెడ్డి, డాక్టర్ సుధారాణి, డాక్టర్ శ్వేత జోష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బుచ్చయ్య పార్థివ దేహానికి మార్నేని రవీందర్ రావు నివాళి



వర్ధన్నపేట ప్రతినిధి,ఫిబ్రవరి 2,తరంగాలు:దామెర బుచ్చయ్య పార్థివ దేహానికి మాజీ స్టేట్ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.వర్ధన్నపేట మండలం బండౌతపురం గ్రామానికి చెందింన దామెర బుచ్చయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ స్టేట్ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వారినివాసానికి వెళ్లి బుచ్చయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు



లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వర్ధన్నపేట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

### మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 2,తరంగాలు :వర్ధన్నపేట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద శివారులోని లక్ష్మి గార్డెన్ లో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రెస్‌మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లలోనే కాంగ్రెస్ పాలన పై ప్రజలు విసుగు చెందారని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని అన్నారు. పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో కెసిఆర్ సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలో నేను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే ఒక తట్టెడు మట్టి కూడా పోయలేదని ఆరోపించారుఎన్నికల్లో లబ్ది పొందెందుకు గిరిజనులను మోసం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మున్సిపాలిటీ నుంచి గిరిజన తండాలను వేరు చేస్తామని అబద్ధపు హామీలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారకాంగ్రెస్ మరోసారి గిరిజనులను మోసం చేస్తోందని, శాస్త్రీయ ఆధారాలు లేకుండా ఓట్లు దండుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు ప్రయత్నిస్తున్నారని ఖండించారు. గిరిజనులు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఏది ఏమైనా వర్ధన్నపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే ఆరురి రమేష్ స్పష్టం చేశారు.

# నక్సలిజంపై పోరాటానికి రూ.3,610 కోట్లు

### మార్చి 31ని డెడ్‌లైన్‌గా ప్రకటించిన కేంద్రం-20 శాతానికిపైగా పెరిగిన నిధుల కేటాయింపు
### భద్రత, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2,తరంగాలు :: దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకుంది. మార్చి 31ని డెడ్‌లైన్‌గా పేర్కొంటూ, నక్సలిజంపై పోరాటానికి ఈసారి కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం వామపక్ష తీవ్రవాదాన్ని తుదముట్టించేందుకు రూ.3,610 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాల కార్యకలాపాలు, పోలీసింగ్ వ్యయం, కేంద్ర సాయుధ బలగాల మోహరింపు వంటి అంశాలకు ఈ నిధులను వినియోగించనున్నారు. అలాగే ప్రత్యేక మౌలిక వసతుల అభివృద్ధి పథకాల కోసం కూడా ఈ మొత్తాన్ని రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంలో (సవరించిన అంచనాల ప్రకారం) నక్సలిజంపై పోరాటానికి రూ.3,006 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. తాజా బడ్జెట్‌లో ఈ వ్యయాన్ని 20 శాతానికి పైగా పెంచుతూ రూ.3,610 కోట్లకు చేర్చడం గమనార్హం. ఇది నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తీసుకుంటున్న కఠిన వైఖరిని స్పష్టంగా చూపుతోంది.నక్సలిజం నిర్మూలనతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం కూడా కేంద్ర లక్ష్యంగా పెట్టుకున్నట్లు బడ్జెట్ ప్రతిపాదనలు సూచిస్తున్నాయి.

# కట్టెల పొయ్యి మీద వంట.. సంప్రదాయం, రుచి, ఆరోగ్యం కలయిక



డెస్క్, ఫిబ్రవరి 2,తరంగాలు ::

భారతీయ సంప్రదాయ వంటగదుల్లో కట్టెల పొయ్యి ఒకప్పుడు అనివార్య భాగంగా ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలా ఇళ్లలో కట్టెల పొయ్యిపైనే వంట కొనసాగుతోంది. ఆధునిక గ్యాస్ స్టౌవులు, ఇండక్షన్‌లు వచ్చినప్పటికీ, కట్టెల పొయ్యిపై వండిన వంటకాలకు ఉండే ప్రత్యేక రుచి, వాసన ఇప్పటికీ మరెక్కడా దొరకదని పెద్దలు చెబుతుంటారు. సంప్రదాయంతో పాటు ప్రకృతికి దగ్గరగా ఉండే ఈ వంట విధానం మన ఆహార సంస్కృతిలో కీలక స్థానం సంపాదించుకుంకట్టెల పొయ్యిపై వండిన అన్నం, పప్పు, కూరలు, చట్నీలు ప్రత్యేకమైన వాసనతో పాటు సహజమైన రుచిని అందిస్తాయని గృహిణులు చెబుతున్నారు. మెల్లగా మంటపై ఉడకడం వల్ల ఆహారంలోని సహజ గుణాలు నిల్వ ఉంటాయని అభిప్రాయం. ముఖ్యంగా మట్టి పాత్రల్లో కట్టెల పొయ్యిపై వండిన వంటకాలు మరింత రుచికరంగా ఉంటాయని, ఆహారానికి ఒక ప్రత్యేకమైన గ్రామీణ ముద్ర పడుతుందని వారు పేర్కొంటున్నారు. ఈ కారణంగానే కొన్ని హోటళ్లు కూడా “కట్టెల పొయ్యి వంట” అనే పేరుతో ప్రత్యేక వంటకాలను అందిస్తున్నాయి ఆరోగ్య పరంగా ఉన్న లాభాకట్టెల పొయ్యిపై మెల్లగా వండే విధానం వల్ల ఆహారం పూర్తిగా ఉడికిపోయి తేలికగా జీర్ణమవుతుందని



ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అధిక వేడి కాకుండా సహజ మంటపై వండటం వల్ల పోషకాలు ఎక్కువగా నశించకుండా ఉండే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. మట్టి పాత్రల్లో వండినప్పుడు ఖనిజాలు ఆహారంలో కలిసే అవకాశం ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని కూడా చెబుతున్నారు. అయితే పొగ ఎక్కువగా ఉండే చోట సరైన గాలి ప్రసరణ లేకపోతే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారుజాగ్రత్తలు, ఆధునిక అవసరాలతో సమతుల్యకట్టెల పొయ్యి వంట సంప్రదాయంగా, ఆరోగ్యకరంగా ఉన్నప్పటికీ కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు. వంటగదిలో సరైన వెంటిలేషన్ ఉండాలి, పొగ బయటకు వెళ్లేలా ఏర్పాటు చేయాలి. పొగ వల్ల కళ్ల మంట, శ్వాస సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన చిమ్నీ వ్యవస్థలు, సురక్షిత కట్టెల పొయ్యిలు వాడితే సంప్రదాయం, ఆరోగ్యం రెండూ కలిసి కొనసాగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కట్టెల పొయ్యి మీద వంట అనేది కేవలం వంట విధానం మాత్రమే కాదు, మన సంస్కృతి, జీవనశైలిని గుర్తుచేసే ఒక జీవంత సంప్రదాయమని వారు పేర్కొంటున్నారు.

# ఆరోగ్యం, పర్యావరణానికి మేలు చేసే ప్రయాణ సాధనం సైకిల్





న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2,తరంగాలు :

ఒకప్పుడు ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండే సైకిల్, కాలక్రమంలో వాహనాల పెరుగుదలతో కొంత వెనుకబడినప్పటికీ, నేటి రోజుల్లో మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ఆరోగ్యంపై అవగాహన పెరగడం, ఇంధన ధరలు అధికమవడం, పర్యావరణ కాలుష్యంపై ఆందోళన పెరగడంతో చాలామంది సైకిల్ వైపు మొగ్గు చూపుతున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ అందుబాటులో ఉండే ఈ సాధనం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారుశారీరక ఆరోగ్యానికి సైక్లింగ్ మేరోజూ క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కాళ్ల కండరాలు బలపడటం, రక్తప్రసరణ మెరుగుపడటం, శరీర బరువు నియంత్రణలో ఉండటం వంటి ప్రయోజనాలు లభిస్తాయని చెబుతున్నారు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో కూడా సైక్లింగ్ ఉపయోగపడుతుందని సూచిస్తున్నారు. తక్కువ సమయంలోనే ఎక్కువ క్యాలరీలు ఖర్చయ్యే వ్యాయామంగా సైకిల్ తొక్కడం నిలుస్తుందని నిపుణుల అభిప్రాయం మనసుకు ఉల్లాసం, ఒత్తిడికి ఉపశమసైక్లింగ్ శరీరానికి మాత్రమే కాదు, మనసుకు కూడా మేలు చేస్తుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. ఉదయం లేదా సాయంత్రం ప్రకృతి మధ్య సైకిల్ తొక్కడం వల్ల ఒత్తిడి తగ్గి, మనసు ప్రశాంతంగా మారుతుందని వారు పేర్కొంటున్నారు. పని ఒత్తిడి, మానసిక అలసటతో బాధపడేవారికి సైకిల్ తొక్కడం ఒక మంచి ఉపశమన మార్గంగా మారుతుందని చెబుతున్నారు. పిల్లలు, యువతలో సైక్లింగ్ అలవాటు పెరిగితే మొబైల్, టీవీ వ్యసనాలు కూడా తగ్గే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు పర్యావరణ పరిరక్షణలో సైకిల్ పాత్రఇంధనం అవసరం లేకుండా నడిచే సైకిల్ పర్యావరణానికి అత్యంత అనుకూలమైన ప్రయాణ సాధనమని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. వాహనాల వల్ల వచ్చే కాలుష్యం, శబ్ద కాలుష్యం తగ్గించడంలో సైకిల్ కీలక పాత్ర పోషిస్తుందని సూచిస్తున్నారు. చిన్న దూరాల ప్రయాణాలకు సైకిల్‌ను ఉపయోగిస్తే ఇంధన ఆదా మాత్రమే కాకుండా ఆరోగ్యం కూడా లభిస్తుందని చెబుతున్నారు. సరైన భద్రతా చర్యలు పాటిస్తూ సైకిల్‌ను రోజువారీ జీవనంలో భాగం చేసుకుంటే వ్యక్తిగత ఆరోగ్యం, సమాజ ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మడిపెద్ది స్రవంతి మల్లేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



తొర్రూర్, ఫిబ్రవరి 2,తరంగాలు: మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పార్టీ పరిశీకులు, ఇంచార్జి మర్రి యాదవ రెడ్డి కలిసి తో కలిసి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తొర్రుర్ లోని 14 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తొర్రురు మున్సిపాలిటీ 14 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మడిపెద్ది స్రవంతి మల్లేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి తిరిగి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన నయవంచక పాలన

## వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి






వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 2,తరంగాలు : కాంగ్రెస్ పాలన నయవంచక పాలన అని వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై బీజేపీ చార్జ్ షీట్ విడుదల చేసింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కోనరెడ్డి చెరువు కబ్జా నుండి కాపాడుతామన్నారు. ఇంత వరకు దాని ఉసేలేదన్నారు. డిగ్రీ కాలేజీకి రెండ్లు ఏండ్లో పక్కభవనం నిర్మించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నాడన్నరు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఇక్కడి యువత ఉద్యమాలు చేస్తే పట్టణంలో ఎన్నికలు ఉన్నాయని రెండు చోట్లు కొబ్బరి కాయ కొట్టిన ఘనత కాంగ్రెస్ ఎమ్మెల్యేకు దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్, పార్క్ నిర్మాణం అన్ని కాలనీలలో సిసి రోడ్లు, మురుగు కాల్వలు లాంటి పనులు చేస్తాం అని వాగ్దానాలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఒక్కటి కూడా చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం వల్లే మామూనుర్ ఏయిర్ పోర్టు వచ్చిందని ఇక్కడి ఎమ్మెల్యే తెలుసుకోవాలన్నారు. హృదయ్, అమృత్ లాంటి పథకాలు మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వము చేపట్టి పట్టణాలు అభివృద్ధికి కృషి చేస్తున్నాయన్నారు. మున్సిపాలిటీ సర్వతో ముఖంగా అభివృద్ధి చెందాలి అంటే డబుల్ ఇంజన్ సర్కారు అవసరమన్నారు12 వార్డులకి 12 గెలిపించి మోడీ నాయకత్వాన్ని బల పరచండి..కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో పూర్తి అయిన పనులను మేం అంటె మేం చేశాం అని కాంగ్రెస్ బిఆర్ఎస్ సొంత డబ్బా కొట్టుకుం టున్నాయన్నారు. వర్దన్నపేట మున్సిపాలిటీలో ఎమ్మెల్యే రెండ్లు ఏండ్లలో చేసిన ఒక్కపని చేప్పమనండి అన్నారు.మున్సిపల్ ఎన్నికల్ల దృష్ట్యా శంకుస్థాపనలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వనాల శ్రీరాములు,మాజీ శాసనసభ్యులు,మాజీ ఎమ్మెల్సీ,మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వర్ రావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ , కన్వీనర్, కో కన్వీనర్ లు ముత్తిరెడ్డి కేశవరెడ్డి , మళ్ళది తిరుపతి రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా వన్నాల వెంకటరమణ,మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం,వర్దన్నపేట ఎన్నికల ప్రభారీ గుజ్జుల సత్యనారాయణ,ఎన్నికల కన్వీనర్ మైస రాము,మున్సిపల్ ఎన్నికల ప్రభారీ జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, మాజీ వైస్ జడ్పీ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మొశీడేటి మహేందర్ రెడ్డి, గడ్డం మహేందర్, పొన్నగోటి వెంకట్రావు, ఎంపీ అనిల్, కొండిటి బాబు, నాయిని నరేందర్,కె.వి రంజన్, కర్క సోమిరెడ్డి, నిమ్మాని సోమేశ్వరరావు,కుచన క్రాంతి కుమార్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కోసం రూ.8 కోట్ల పన్ను చెల్లింపు

**- నిజామాబాద్ కార్పొరేషన్ చరిత్రలో రికార్డు వసూలు- మేయర్ రేసులో కాంగ్రెస్ అభ్యర్థి చర్యపై రాజకీయ చర్చ**

**- ఎన్నికల వేళ బయటపడిన కోట్ల బకాయిలు**

నిజామాబాద్, ఫిబ్రవరి 2,తరంగాలు :నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సంచలన ఘటన చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి మేయర్ పదవి రేసులో ఉన్న కార్పొరేటర్ అభ్యర్థి కే. శమంత నరేందర్ రెడ్డి రూ.8,16,65,000 ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించారు. నామినేషన్‌కు అవసరమైన నో డ్యూ సర్టిఫికేట్ కోసం ఈ భారీ మొత్తం మున్సిపల్ ఖజానాకు చేరింది.2009 నుంచి దాదాపు 17 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత వెలుగులోకి వచ్చాయి. నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌లో డైరెక్టర్‌గా ఉన్న నరేందర్ రెడ్డి భార్య కార్పొరేటర్‌గా పోటీ చేయాల్సి ఉండటంతో నో డ్యూ సర్టిఫికేట్ తప్పనిసరి అయ్యింది. బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని అధికారులు స్పష్టం చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.అర్ధరాత్రి 12 గంటల వరకు సాగిన వాదనల అనంతరం చట్టం ముందు అందరూ సమానమేనని, బకాయిలు తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని న్యాయస్థానం తేల్చిచెప్పింది. దీంతో ఆరు భారీ డీడీల రూపంలో మొత్తం రూ.8.16 కోట్లను మున్సిపల్ అధికారులకు సమర్పించారు. ఇది నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఒక వ్యక్తి నుంచి ఇంత భారీ పన్ను వసూలైన తొలి ఘటనగా నిలిచింది. సామాన్యుల నుంచి వందల రూపాయల పన్ను కోసం కఠినంగా వ్యవహరించే యంత్రాంగం, ఇన్నేళ్లుగా



కోట్ల బకాయిలను ఎందుకు వసూలు చేయలేకపోయిందన్న అంశంపై ఇప్పుడు విస్తృత చర్చ జరుగుతోంది. ఎన్నికలు వచ్చినప్పుడే బకాయిలు వసూలవుతాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయిమేయర్ పదవి మహిళలకు రిజర్వ్ కావడంతో నరేందర్ రెడ్డి ఈ భారీ మొత్తాన్ని చెల్లించారని స్థానికంగా చర్చ సాగుతోంది. ఈ పన్ను చెల్లింపు రాజకీయంగా ఆయనకు మైలేజ్ ఇస్తుందా, లేక విమర్శలకు దారితీస్తుందా అన్నది రానున్న రోజుల్లో తేలనుంది. అయితే, ఒక్క రాత్రిలో కార్పొరేషన్ ఖజానా కళకళలాడిన విషయం మాత్రం నగరమంతా హాట్ టాపిక్‌గా మారింది.

# హైదరాబాద్ శివార్లలో తల్లీబిడ్డల ఆత్మహత్య

**కుటుంబ, ఆస్తి గొడవల కోణంలోనూ కొనసాగుతున్న దర్యాప్తు**

**ఒంటరితనమే ప్రధాన కారణమని ప్రాథమిక నిర్ధారణ**

**సూసైడ్ నోట్, సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ స్వాధీనం**

**ఫోరెన్సిక్ విశ్లేషణతో మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం**

హైదరాబాద్, ఫిబ్రవరి 2,తరంగాలు :: హైదరాబాద్ శివార్లలో జరిగిన తల్లీబిడ్డల ఆత్మహత్య ఘటనలో క్రమంగా కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. చర్లపల్లి--ఘట్‌కేసర్ రైల్వే ట్రాక్‌పై ఐటీ ఉద్యోగిని విజయరెడ్డి తన ఇద్దరు పిల్లలు చేతన, విశాల్‌తో కలిసి బలవన్మరణానికి పాల్పడిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దారుణానికి ఆమెను వెంటాడిన తీవ్ర ఒంటరితనమే ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఉప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన విజయరెడ్డికి 2007లో సురేందర్‌రెడ్డితో వివాహమైంది. భర్త నాలుగేళ్లుగా దుబాయ్‌లో ఉద్యోగం చేస్తుండటంతో ఆమె తల్లితో కలిసి నివసిస్తూ, నగరంలోని ఓ ఐటీ సంస్థలో టీమ్ లీడర్‌గా పనిచేస్తున్నారు. నైట్ షిఫ్టుల కారణంగా ఇద్దరు పిల్లలను హాస్టల్‌లో ఉంచి చదివించాల్సి వచ్చింది. భర్త దూరంగా ఉండటం, పిల్లలు కూడా దగ్గర లేకపోవడంతో గత 15 రోజులుగా ఆమె తీవ్ర ఒంటరితనానికి లోనై, స్నేహితులు, బంధువుల వద్ద తన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. శనివారం తెల్లవారుజామున హాస్టల్ నుంచి పిల్లలను కారులో తీసుకువచ్చిన విజయరెడ్డి, చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద కారు నిలిపారు. అక్కడ పార్కింగ్ స్లిప్ వెనుక భాగంలో "నాకు బతకాలని లేదు. నేను లేకపోతే పిల్లలు అనాథలవుతారు. అందుకే నాతో పాటే తీసుకెళ్తున్నా" అంటూ సూసైడ్ నోట్ రాశారు. ఆ నోట్‌ను ఫొటో తీసి వాట్సప్ స్టేటస్‌గా కూడా



పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం పిల్లలతో కలిసి గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఘటన స్థలంలో ఉన్న కారు నుంచి సూసైడ్ నోట్‌తో పాటు విజయరెడ్డి సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ పరిశీలనకు పంపించారు. ఆత్మహత్యకు ముందు ఆమె ఎవరితో మాట్లాడింది, చాటింగ్ వివరాలు, కాల్ డేటా వంటి అంశాలపై లోతుగా విచారణ చేస్తున్నారు. కుటుంబ కలహాలు లేదా ఆస్తి వివాదాల కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# నాడు పార్కులే... నేడు ప్లాట్లుగా మారుతున్నాయ్

**ప్రజావసర స్థలాల పరిరక్షణపై హైడ్రా ప్రజావాణికి వినతులు-పార్కులు, రహదారులు, ఓపెన్ ప్లేస్‌లపై**

**ఆక్రమణల ఆరోపణలు-ఒకేరోజు 65 ఫిర్యాదులు నమోదు**

**ఫిర్యాదుదారుల ముందే అధికారులకు బాధ్యతలు అప్పగింపు**



హైదరాబాద్, ఫిబ్రవరి 2,తరంగాలు :: లే అవుట్లు వేసినప్పుడు పార్కులుగా చూపించిన స్థలాలు, ఆ తర్వాత ప్లాట్లుగా మారిపోతున్నాయంటూ పలు కాలనీల వాసులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులు చేశారు. గ్రామపంచాయతీ లే అవుట్ల నుంచి హుడా లే అవుట్ల వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని వారు వాపోయారు. పార్కులుగా చూపి ఆయా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు గిఫ్ట్ డీడ్లు రాసిచ్చిన తర్వాత కూడా ఆ స్థలాలు ప్లాట్లుగా మారిపోయాయని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాలు, రహదారులు, ఓపెన్ ప్లేస్‌లను కూడా వదలకుండా ఆక్రమణలు జరుగుతున్నాయని పలు వురు హైడ్రా ప్రజావాణికి వినతులు సమర్పించారు. తుర్కయాంజల్ మున్సిపాలిటీ 24వ వార్డు పరిధిలో గతంలో హైడ్రా ఆక్రమణలు, ప్రహరీలను తొలగించినప్పటికీ ప్రయో జనం లేకుండా పోయిందని స్థానికులు తెలిపారు. అక్కడ రోడ్డు నిర్మాణానికి ఆక్రమణదారులు అడ్డుపడుతున్నారని, అధికారులు చొరవ చూపడం లేదని ఆరోపిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.సోమవారం నిర్వహించిన హైడ్రా ప్రజావాణిలో మొత్తం 65 ఫిర్యాదులు అందాయి. వీటిని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా పరిశీలిం చారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత శాఖల అధికారులకు సమస్యల పరిష్కార బాధ్యతలను అప్పగిస్తూ, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుల వివరాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా భాగ్యత్‌నగర్ సర్వే నంబర్ 97లోని శ్రీ రాంనగర్ కాలనీలో రెండు పార్కులు కబ్జాకు గురవుతున్నాయని కాలనీ ప్రతినిధులు తెలిపారు. సరోర్నగర్ మండలం చంపాపేట్‌లోని దుర్గాభవానీ నగర్‌లో పార్కు ఇంటి స్థలంగా మారిందని ఆరోపించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం భాగ్యలక్ష్మి కాలనీలో ఆరు పార్కులు, ఓపెన్ ప్లేస్‌లు ఆక్రమణలకు గురవుతున్నాయని, రాజకీయ జోక్యంతో +ఎవీజ పనులు నిలిచిపోయాయని వాపోయారు.అల్మాస్‌గూడ శ్రీ హిల్స్ కాలనీ ఫేజ్--2లో పార్కు స్థలంలో ఇళ్లు నిర్మించారని, మిగిలిన స్థలాన్నైనా కాపాడాలని కోరారు. మచ్చబొల్లారంలో రహదారి, వరద కాలువ కోసం ఉంచిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేశారని, శ్రీ సాయి రెడ్డి లే అవుట్ సమీపంలోని మూత్కుల్ కుంట అలుగు ఆక్రమణలతో నీటమునుగుదల సమస్య తలెత్తిందని ఫిర్యాదులు వచ్చాయి. బండ్లగూడ జాగీర్, గందంగూడ గ్రీన్ పార్క్ కాలనీలో ప్రధాన రహదారి వెడల్పు తగ్గిపోయిందని, మణికొండలోని సచివాలయ ఉద్యోగుల కాలనీలో పార్కులు, ప్రజావసర స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని వాసులు హైడ్రాను ఆశ్రయించారు. ప్రజావసర స్థలాల పరిరక్షణకు హైడ్రా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటుందని, ఆక్రమణలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని కమిషనర్ రంగనాథ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు చేరిక

**మియాపూర్‌లో అప్రమత్తతతో వ్యవహరించిన పోలీసులు**

**పెట్రోలింగ్‌లో గుర్తించి రెండు గంటల్లో అప్పగింపు**

**పిల్ల భద్రతపై పోలీసుల వేగవంతమైన స్పందన తల్లిదండ్రుల హర్షం**




హైదరాబాద్,ఫిబ్రవరి 2,తరంగాలు :: మియాపూర్‌లో తప్పిపోయిన ఐదేళ్ల బాలుడిని పోలీసులు క్షేమంగా గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. సైబరాబాద్ పోలీస్ పరిధిలోని మియాపూర్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి ఈ ఘటనను సఫలీకృతం చేశారు. మియాపూర్ న్యూ కాలనీకి చెందిన రాజేష్ కుమారుడు సిద్ధార్థ్ (5) ఈ రోజు ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ అనుకోకుండా సుమారు ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తప్పిపోయాడు. అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు బాలుడిని గమనించి సురక్షితంగా తీసుకువచ్చారు. బాలుడి వివరాలు తెలుసుకుని తల్లిదండ్రుల ఆచూకీ కోసం సుమారు రెండు గంటలపాటు శ్రమించి చివరకు కుటుంబానికి అప్పగించారు. ఈ ఘటనపై మియాపూర్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ, పిల్లల భద్రతకు పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా తిరుగుతున్న పిల్లలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాలుడిని ఎంత వెతికినా ఆచూకీ లభించక పోలీసులకు ఫిర్యాదు చేయాలనుకుంటున్న సమయంలోనే పోలీసులు ముందస్తుగా తమ కుమారుడిని గుర్తించి క్షేమంగా అప్పగించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల భద్రతలో పోలీసుల వేగవంతమైన స్పందనకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గీత కార్మికుడి కుటుంబానికి అండగా కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా సంస్థ

వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 2,తరంగాలు : కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా వారి ఆధ్వర్యంలో గీత కార్మికుడి కుటుంబానికి కుట్టు మిషన్ అందజేసి అండగా నిలిచారు వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన బత్తిని రాజు కల్లుగీత కార్మికుడు కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. నిరుపేద కుటుంబం కావడంతో జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు శ్రీనివాస్,గణేష్ వెంటనే కానా అసోసియేషన్ నుండి వారి కుటుంబానికి రూ.20వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్ అందజేశారు.దానిని కేజీ కేఎఫ్ నాయకులు బాధితుడి ఇంటికి వెళ్లి కుట్టు మిషన్ ను అందజేసి ఎల్లవేళల బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యు తెలంగాణ




కల్లుగీత కార్మిక సంఘం వరంగల్ జిల్లా నాయకుల తో పాటు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ల్యాబర్తి గ్రామ సొసైటీ అధ్యక్షులు బత్తిని రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

రావి నారాయణ రెడ్డికి తెలంగాణలో

# సముచిత గౌరవం కల్పిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

**పాఠ్యాంశాల్లో చరిత్ర, విగ్రహ ఏర్పాటు అంశాలపై ప్రభుత్వ నిర్ణయం**
**రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ పురస్కారం ప్రదానం**
**తెలంగాణ రైతాంగ పోరాటానికి చిరస్మరణీయ నేతగా ప్రశంసలు**







హైదరాబాద్,ఫిబ్రవరి 2,తరంగాలు :: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన సమరయోధుడు రావి నారాయణ రెడ్డి కి తెలంగాణ సమాజంలో ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రావి నారాయణ రెడ్డి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడం, వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి, మంత్రిమండలిలో నిర్ణయం తీసుకుని గౌరవం పెంచే చర్యలు చేపడతామని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 'రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ పురస్కారం -- 2025'ను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రావి నారాయణ రెడ్డి జీవితాన్ని సీఎం స్మరించుకున్నారు. అరాచక శక్తులకు వ్యతిరేకంగా సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో రావి నారాయణ రెడ్డి కీలక పాత్ర పోషించారని సీఎం అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, పేదల కోసం తన 500 ఎకరాల భూమిని దానం చేసిన గొప్ప వ్యక్తిత్వమన్నారు. 'బండెనక బండి కట్టి' అంటూ తెలంగాణ సమాజాన్ని చైతన్యం చేసిన బండి యాదగిరి వంటి వారిని ప్రభావితం చేసిన నాయకుడిగా ఆయనను కొనియాడారు.దేశంలో తొలి ప్రధాని నెహ్రూకన్నా అధిక మెజారిటీతో పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన ఘనత రావి నారాయణ రెడ్డికే దక్కిందని సీఎం గుర్తు చేశారు. ప్రజా తీర్పుకు ప్రతీకగా తొలి పార్లమెంట్ భవనాన్ని నెహ్రూ చేతుల మీదుగా కాకుండా, రావి నారాయణ రెడ్డితోనే ప్రారంభింపజేశారని వివరించారు. 60 ఏళ్ల వయసులోనే రాజకీయ పదవులు, పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుని ప్రజలకు స్ఫూర్తిగా నిలిచిన నాయకుడని ప్రశంసించారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి జాతీయ పురస్కారం దక్కడం సముచితమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో ఆయన పోషించిన పాత్ర, అనుభవం పరిపాలనకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. హైదరాబాద్‌లోని రావి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు చాడ వెంకట్ రెడ్డి, కార్యదర్శి కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

**: వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్**
**పదోన్నతి పొందిన సివిల్ ఎస్సైలకు అభినందనలు**
**బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యం**
**అప్పగించిన పనుల్లో సమర్థత అవసరం**
**కమిషనరేట్‌లో మర్యాదపూర్వక భేటీ**



వరంగల్, ఫిబ్రవరి 2,తరంగాలు :: బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ, అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో వివిధ విభాగాల్లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వేణుగోపాల్ రెడ్డి, రాజేందర్, పర్వీన్‌లు సోమవారం కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి అనేది బాధ్యతలను మరింత పెంచుతుందని, కొత్త హోదాలో మరింత నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఉందని సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, బాధితులకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. చట్ట పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ ప్రతిష్ఠను కాపాడేలా ప్రతి అధికారి క్రమశిక్షణతో, నిజాయితీతో పనిచేయాలని సీపీ పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ధ్యేయంగా విధులు నిర్వహిస్తేనే సమాజంలో పోలీసులపై విశ్వాసం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతం చేయాలి : కవిత

**రెండేళ్లుగా కొనసాగుతున్న సిట్ విచారణపై ప్రశ్నలు**
**అధికారులు పిలిస్తే హాజరవుతా : కవిత స్పష్టం**
**దోషులకు శిక్ష పడేలా చర్యలు కోరుతూ డిమాండ్**
**కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 2,తరంగాలు :: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ వ్యవహారంపై జరుగుతున్న సిట్ విచారణను త్వరితగతిన ముగించి, దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కేసులో అధికారులు పిలిస్తే తాను పూర్తిగా సహకరిస్తానని, విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ, ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ప్రారంభమై ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తయ్యిందని గుర్తుచేశారు. విచారణ ఇంతకాలం సాగడం ఏమిటని ప్రశ్నిస్తూ, ఇంకెప్పుడు విచారణ పూర్తవుతుందని, దోషులను ఎప్పుడు శిక్షిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. సిట్ విచారణపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఏమి జరిగిందన్న విషయాలను కేసీఆర్ తానే బయటపెడతారని భావిస్తున్నట్లు కవిత తెలిపారు. ఈ కేసు విచారణనే తప్పుబడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడటం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. చట్టాలను గౌరవించడం, అధికారులకు సహకరించడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గుంట నక్కలతో కలిసి కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. తన ఫోన్‌తో పాటు తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నట్లు చెప్పారు. అయినప్పటికీ, నిజాలు బయటకు రావాలంటే సిట్ విచారణకు పూర్తిగా సహకరించేందుకు సిద్ధమని, అధికారులు పిలిస్తే తప్పకుండా వెళతానని కవిత స్పష్టం చేశారు.

పెద్దగాని కళావతి సోమన్నను

# అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



తొర్రూర్, ఫిబ్రవరి 2,తరంగాలు : తొర్రూర్ మున్సిపాలిటీ 06వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 06వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెద్దగాని కళావతి సోమన్న ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ప్రజలకు కోరారుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలను నేరుగా అర్థం చేసుకొని పరిష్కరించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని వారు పేర్కొన్నారు.పెద్దగాని కళావతి సోమన్న ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరించే సామర్థ్యం ఉన్న



నాయకురాలన్నారు. ఆమెను భారీ మెజారిటీతో గెలిపిస్తే, 06వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తారని భరోసా ఇచ్చారు.అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. 06వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తైన చేతి గుర్తుకు ఓటు వేసి, పెద్దగాని కళావతి సోమన్న ను గెలిపించి అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్దగాని కళావతి సోమన్న, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండే

# నాయకురాలు బసనబయిన ఐలమ్మ

**భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధిలో భాగస్వాములు కండి**
**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



తొర్రూరు,ఫిబ్రవరి 2,తరంగాలు తొర్రూరు పట్టణం 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బసనబోయిన్ ఐలమ్మకు మద్దతుగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తొర్రూరు పట్టణంలోని 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బసనబయిన ఐలమ్మ ను గెలిపించాలని కోరుతూ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు 13వ వార్డులోని ఎర్ర సోంల్లా తండా, దస్రు తండా ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తైన చేతి గుర్తుకు ఓటు వేసి ఐలమ్మ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు,





బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని వారు పేర్కొన్నారు. అదేవిధంగా, బసనబయిన ఐలమ్మ ప్రజలకు అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకురాలని పేర్కొన్నారు. ఆమెను గెలిపిస్తే 13వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బసనబోయిన ఐలమ్మ గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. 13వ వార్డు ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతును ప్రకటిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీదేవిని అభినందించిన జిల్లా కలెక్టర్




వరంగల్ ప్రతినిధి, 2 ఫిబ్రవరి, తరంగాలు: పీఎం ముద్రా లోన్ ద్వారా వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో క్యాంటిన్‌ను విజయవంతంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచిన మట్టెవాడకు చెందిన మొగిలి శ్రీదేవిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం అభినందించారు.శ్రీదేవి, జనవరి 26న న్యూఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్ సెక్రటరీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక స్వీకరించిన సందర్భంగా, ఈ కార్యక్రమానికి గుర్తింపుగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం ముద్రా లోన్‌ను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి సాధిస్తూ ఇతరులకు ప్రేరణగా నిలవడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
మంగళవారం 3 ఫిబ్రవరి 2026

## మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్‌ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



వరంగల్ ఫిబ్రవరి,2 తరంగాలు: మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు పాల్గొన్నారు.

ఒక క్వింట బియ్యం, రెండు నూనె కాన్లు అందజేసిన

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





రాయపర్తి, ఫిబ్రవరి 2,తరంగాలు : బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలోనిరుపేద కుటుంబలకు చెందిన మాదగాని లచ్చుమ్మ , కూరపాటి అంశమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలో బియ్యం, ఒక నూనె క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద్ ఐత రామచందర్ పిరని వెంకన్న, ఐత రవి, సంకినేని ఎల్లస్వామి, చందు రాము,గ్రామ పార్టీ స్థానిక నాయకులు తెరాల యాకయ్య, చిర్ర శ్రీను, కేతం ఎల్లయ్య, తెరాల సదానందం, కూరపాటి ముతేయ్య, కేక్కర్ల సదానందం, కనుక్కుట్ల కుమార్, స్వామి కొండేటి, లక్ష్మయ్య, మేడి రాము, కొరపాటి మధు, దురుశెట్టి వెంకన్న, కొండేటి లక్ష్మయ్య, రాసల రామ్మూర్తి, కొండ లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ సన్నద్ధత దిశగా భారత్.. రికార్డు రక్షణ బడ్జెట్

- ?7.85 లక్షల కోట్లతో రక్షణ రంగానికి భారీ కేటాయింపు
- మాడర్నైజేషన్‌పై దృష్టి.. మూలధన వ్యయం 22% పెంపు
- దేశీయ పరిశ్రమలకు పెద్దపీట.. ఆత్మనిర్భర్‌కు బలం




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2,తరంగాలు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 రక్షణ బడ్జెట్ దేశాన్ని యుద్ధానికి సిద్ధంగా ఉంచే దిశగా స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. ఈ ఏడాది రక్షణ రంగానికి రికార్డు స్థాయిలో ?7.85 లక్షల కోట్లను కేటాయించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది సుమారు 15 శాతం పెరుగుదలగా ఉండటం విశేషం. ఇటీవలి కాలంలో ఇదే అతిపెద్ద వార్షిక పెంపుగా నిపుణులు పేర్కొంటున్నారు. ఈ బడ్జెట్‌తో దేశ రక్షణ వ్యయం జీడీపీలో సుమారు 2 శాతానికి చేరింది. ఇది గత దశాబ్దంలో అత్యధిక స్థాయి. ముఖ్యంగా మూలధన వ్యయాన్ని 22 శాతం పెంచి ?2.19 లక్షల కోట్లకు చేర్చడం ద్వారా సాయుధ దళాల ఆధునికీకరణకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. సరిహద్దు మౌలిక సదుపాయాలు, ఆయుధాల నవీకరణ, భవిష్యత్ యుద్ధ అవసరాలకు అనుగుణంగా ఈ కేటాయింపులు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, మూలధన కొనుగోళ్లలో 75 శాతం దేశీయ పరిశ్రమలకే కేటాయించాలని నిర్ణయించింది. యుద్ధ విమానాలు, క్షిపణులు, నౌకలు, డ్రోన్లు, ఏరో ఇంజిన్లు వంటి కీలక రంగాల్లో దేశీయ తయారీకి ఇది పెద్ద ఊతమని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ విధానం ద్వారా దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి, స్వదేశీ సాంకేతికతను బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని తెలిపారు. పరిశోధన, అభివృద్ధికి కీలకమైన డీఆర్‌డీవోకు ఈ బడ్జెట్‌లో ?29,100 కోట్లు కేటాయించారు. స్వదేశీ ఆయుధ వ్యవస్థలు, అత్యాధునిక టెక్నాలజీ అభివృద్ధిని వేగవంతం చేయడమే దీని ఉద్దేశం. మరోవైపు సైనికుల సంక్షేమానికి కూడా పెద్దపీట వేసిన కేంద్రం, పెన్షన్ల కోసం ?1.71 లక్షల కోట్లు కేటాయించింది. మాజీ సైనికులకు వైద్య సేవలు అందించే ఈసిహెచ్ఎస్ నిధులను కూడా గణనీయంగా పెంచింది. మొత్తంగా ఈ రక్షణ బడ్జెట్ దీర్ఘకాలిక, బహుళ ఫ్రంట్ ఒత్తిడులను ఎదుర్కొనేలా భారత్ సిద్ధమవుతోందన్న సంకేతాలను ఇస్తోంది. భద్రతా సవాళ్లు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, సాయుధ దళాల బలోపేతం, దేశీయ పరిశ్రమల అభివృద్ధి, సాంకేతిక స్వావలంబన దిశగా ఈ బడ్జెట్ కీలక మైలురాయిగా మారుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.




## సముద్ర యుద్ధాల్లో భారత్ కొత్త దిశ

- వేగం, పరిధి, ఘాతుకతకు ప్రాధాన్యం
- కొత్త తరహా క్షిపణులతో నౌకాదళ బలం - అడ్డుకోలేని దాడుల వైపు వ్యూహ మార్పు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి,2 తరంగాలు: :

భారత నౌకాదళ యుద్ధ వ్యూహంలో కీలకమైన మార్పు చోటుచేసుకుంటోంది. సముద్ర యుద్ధాల్లో ఇక క్షిపణుల సంఖ్యకన్నా వాటి వేగం, దాడి పరిధి, ఒక్క దెబ్బలో కలిగించే నష్టం ప్రధానంగా మారుతున్నది. ఈ దిశగా కేంద్ర బడ్జెట్‌లో రక్షణ రంగానికి కేటాయింపులు పెంచుతూ, భవిష్యత్ యుద్ధాలకు అనుగుణంగా నౌకాదళాన్ని సిద్ధం చేస్తున్నట్లు రక్షణ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకు భారత నౌకాదళానికి నిరోధక శక్తిగా నిలిచిన క్షిపణులు కీలక పాత్ర పోషించాయి. అయితే, ఇప్పుడు అత్యంత వేగంతో ప్రయాణించి శత్రు నౌకల రక్షణ వలయానికి దూరం నుంచే లక్ష్యాన్ని ఛేదించే కొత్త తరహా క్షిపణుల అభివృద్ధిపై దృష్టి సారించారు. దీని ద్వారా ప్రత్యర్థి గగన, సముద్ర రక్షణ వ్యవస్థలను దాటుకుని దాడి చేసే సామర్థ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అత్యధిక వేగంతో దూసుకెళ్లే ఈ క్షిపణులను అడ్డుకోవడం ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత క్లిష్టమని రక్షణ విశ్లేషకులు పేర్కొంటున్నారు. లక్ష్యాన్ని తాకే సమయంలో ఏర్పడే భారీ ఢీ ప్రభావంతో శత్రు నౌకల నిర్మాణం దెబ్బతినడం, రక్షణ కవచాలు ఛేదించబడటం, కమాండ్ వ్యవస్థలు నిర్వీర్యం కావడం వంటి నష్టాలు సంభవించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఇది కేవలం ఆయుధాల అభివృద్ధి మాత్రమే కాకుండా, భారత నౌకాదళ యుద్ధ సిద్ధాంతంలో వచ్చిన మౌలిక మార్పుగా రక్షణ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటివరకు దాడులను తట్టుకునే వ్యూహం నుంచి, ప్రత్యర్థికి అడ్డుకోలేని దాడులు చేసే దశకు భారత్ అడుగులు వేస్తోందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. సముద్రంలో బహుస్థాయి రక్షణ వ్యవస్థలను నిర్మిస్తున్న దేశాల మధ్య వేగం, పరిధి కలిగిన దాడి సామర్థ్యమే భవిష్యత్ నిర్ణాయక శక్తిగా మారనుందని పేర్కొంటున్నారు.



## పాక్ నుంచి వలస వచ్చిన హిందూ దళితులకు ఇండ్లు ఇవ్వాలి : సుప్రీంకోర్టు

కేవలం పౌరసత్వం సరిపోదన్న ధర్మాసనం-గౌరవంగా జీవించే హక్కు కల్పించాలని ఆదేశం

నివాసాల తొలగింపులు నిలిపివేయాలని సూచన-నాలుగు వారాల్లో కేంద్రం సమాధానం ఇవ్వాలి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2,తరంగాలు :: పాకిస్తాన్ నుంచి వలస వచ్చి భారత్‌లో నివసిస్తున్న హిందూ దళితులకు ప్రభుత్వం తప్పనిసరిగా ఇండ్లు కేటాయించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేవలం భారత పౌరసత్వం ఇవ్వడం సరిపోదని, గౌరవంగా జీవించే అవకాశం కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్రానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్ లతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ వ్యాఖ్యలు చేసింది. పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన హిందూ దళితులు ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని కోర్టు గుర్తించింది. ముఖ్యంగా మజ్నూ కా తిలా, సిగ్నేచర్ బ్రిడ్జి పరిసరాల్లో ఎక్కువ మంది హిందూ దళితులు నివసిస్తున్నారని పేర్కొంది. అయితే ఆక్రమణల పేరుతో వారి నివాసాలను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తుండటంతో వారు నిత్యం భయంతో జీవిస్తున్నారని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు వారి జీవన భద్రతను మరింత దెబ్బతీస్తాయని స్పష్టం చేసింది. పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందూ దళితులకు పౌరసత్వంతో పాటు పునరావాసం, నివాస సదుపాయాలు కల్పించాలని ధర్మాసనం కేంద్రాన్ని ఆదేశించింది. ఆక్రమణల తొలగింపు లేదా అభివృద్ధి పనుల పేరుతో వారి ఇళ్లను కూల్చివేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొంటూ, ప్రస్తుతం నివాసాల తొలగింపును నిలిపివేయాలని సూచించింది. ఈ అంశంపై నాలుగు వారాల్లోగా కేంద్ర ప్రభుత్వం తన స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో సుమారు 250 కుటుంబాలు పాకిస్తాన్ నుంచి వలస వచ్చి నివసిస్తున్నాయని, దాదాపు వెయ్యి మంది వరకు హిందూ దళితులు ఉంటారని అంచనా. కొన్నేళ్లుగా భారత్‌లో జీవిస్తున్నప్పటికీ సరైన నివాస భద్రత లేకుండా గడుపుతున్న వీరి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

## వైసీపీ రెచ్చగొట్టే ఉచ్చులో పడొద్దు : సీఎం చంద్రబాబు



మంత్రులు, సీనియర్ నేతలతో టెలీకాన్ఫరెన్స్

హింసకు తావిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

అమరావతి, ఫిబ్రవరి 2,తరంగాలు : : ఆంధ్రప్రదేశ్‌లో అలజడి సృష్టించడానికి, హింసను ప్రేరేపించడానికి వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఈ ఉద్దేశంతోనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, చర్యలకు పాల్పడుతోందని పేర్కొంటూ, ఆ పార్టీ వేసే ట్రాప్‌లో టీడీపీ నేతలు, కార్యకర్తలు పడొద్దని ఆయన హితవు పలికారు. ఈ మేరకు సోమవారం ఉదయం మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారాన్ని కోల్పోయిన అసహనంతోనే వైసీపీ ఈ విధమైన రెచ్చగొట్టే రాజకీయాలకు పాల్పడుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీ శ్రేణులు మరింత సంయమనం పాటించాలని సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్‌తో పాటు ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు. వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతున్న నేపథ్యంలో, టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. హింస, విధ్వంసం, అవినీతే వైసీపీ పునాదులని విమర్శించిన చంద్రబాబు, వారి ఉచ్చులో పడి ప్రవర్తిస్తే వారికీ మనకూ తేడా ఉండదని హెచ్చరించారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు ఇప్పటికే చీదరించుకుంటున్నారని, ఆ పాపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కుట్రలు పన్నుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా వైసీపీ నేతలకు సహజంగానే నచ్చదని, అందుకే దాన్ని అడ్డుకునేందుకు వారు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ముఖ్యమంత్రి తెలిపారు.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460. Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com